మనం అనంతపురం

గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16

మేము నీళ్లు తాగమా..?



రోడ్డుపై బైఠాయించి, అధికారులను అడ్డగించిన గ్రామప్రజలు

- జన్మభూమి కోసం వచ్చిన అధికారులు
- తాగునీటి కోసం అధికారులను అడ్డగించిన గ్రామస్తులు
- రోడ్డుపై బైఠాయించి నిరసన
- జెడ్పీటీసీ హామీతో ఆందోళన విరమణ

2 లో

ఐసీడీఎస్‌లో

నకిలీలీలలు

- తప్పడు ధృవీకరణ పత్రాలతో లింక్ సూపర్‌వైజర్లుగా ఎంపిక
- భారీగా డబ్బు చేతులు మారినట్లు ఆరోపణలు
- అన్ని అర్హతలున్న వారికి అన్యాయం
- న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో బాధితులు

2 లో

అవినీతి, అవకతవకలు, అక్రమాలు, ఆరోపణలు, అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న సమగ్ర శిశు సంక్షేమ(ఐసీడీఎస్)శాఖ ప్రతి రోజూ పత్రికల్లో పతాక శీర్షికవుతోంది. తాజాగా ఆ శాఖలో లింక్ సూపర్‌వైజర్ల ఎంపిక ప్రక్రియ. ఆ శాఖలో కలకలం రేపుతోంది. నకిలీ సర్టిఫికెట్లతో కొందరు లింక్ సూపర్‌వైజర్లుగా ఎంపికయ్యారనే ఆరోపణలతో మరోసారి ఆ శాఖ పరువు బజారునపడింది. కొందరు అధికారులు భారీగా డబ్బులు తీసుకొని అనర్హులను ఎంపిక చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో ప్రాజెక్ట్ అధికారుల పాత్రపైనా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. (కదిరి, మనం ప్రతినిధి):

ఫిబ్రవరి నుంచి కియాలో ఉద్యోగాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



కియా ఎండితో మాట్లాడుతున్న కలెక్టర్

పెనుకొండ మనంప్రతినిధి : ప్రపంచ దిగ్గజ కియా కార్ల పరిశ్రమ లో ఫిబ్రవరి నుంచి ఉద్యోగాల నియామానికి చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు.

కియా ఎండితో సమావేశం

బుధవారం పెనుకొండ సమీపంలోని కియా ప్రాజెక్టు కార్యాలయంలో కియా మోటర్స్ కంపెనీ ఎండీ మిస్టర్ షిమ్, ఇతర కొరియన్ ప్రతినిధులు, అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. కియాలో ఉద్యోగాల కల్పన, కంపెనీ పనుల పురోగతిపై చర్చించారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కియాలో ఉద్యోగాల ప్రక్రియ చాలా పాదర్శకంగా జరుగుతుందున్నారు. దళారులపేరుతో ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. అనంతపురము జిల్లా వారికీ ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు కావాల్సి టెక్నికల్ విద్యార్హతలు, పరీక్షల ప్రక్రియ గురించి కంపెనీ ఎండితో చర్చించామన్నారు. ఉద్యోగాల నియామకం శిక్షణ గురించి కొరియన్ వెబ్‌సైట్, మన ప్రభుత్వవెబ్‌సైట్‌లో ఉంచడంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్‌మీడియాకు తెలియచేస్తామన్నారు. ఉద్యోగాల విషయంలో ప్రజలేవరూ మోసపోకుండా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిబ్రవరి నుంచి జూన్ వరకు అనుభవం ఉన్నావారి ని, జూలై నుంచి వచ్చే ఏడాది మే వరకు సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్

మిగతా 2లో...

ప్రజా సంక్షేమమే ధ్యేయం



భూమి పూజ చేస్తున్న మంత్రి కాలవ

- రాయదుర్గం ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం
- జన్మభూమి కార్యక్రమంలో మంత్రి కాలవ

8 లో

ప్రజల ఆరోగ్య పరిరక్షణే

ప్రభుత్వ ధ్యేయం

మంత్రి పరిటాల సునీత

8 లో



బాలామృతం ప్యాకెట్ చూపుతూ మాట్లాడుతున్న మంత్రి పరిటాల

రైతులకు ఇచ్చిన మాట

నిలబెట్టుకుంటాం

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి దేవినేని ఉమా

14 లో



ప్రశంసాపత్రాలను అందజేస్తున్న మంత్రి ఉమా

ఐసీడీఎస్‌లో నకి'లీల'లు

కదిరి, జనవరి 3(మనం ప్రతినిధి) : కదిరి ఐసీడీఎస్ పడమర శాఖలో లింక్ సూపర్‌వైజర్లుగా నియమితులైన వారిలో కొందరు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే ప్రాజెక్ట్ పరిధిలో పని చేసే కొందరు వర్కర్లు విద్యార్హతలకు సంబంధించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి, ఉద్యోగాలు పొందడం ఆ శాఖలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కదిరి రూరల్ మండలంలో పని చేసే ఓ కార్యకర్త డిగ్రీ విద్యార్హత ఉన్నప్పటికీ ఎక్కువ వయస్సు కలిగిన ఆమెను ఎంపిక చేయడం ఆ శాఖలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. లింక్ సూపర్‌వైజర్‌కు దరఖాస్తు చేసుకునే సమయానికి 45 ఏళ్లకు లోబడి ఉండాలనేది నిబంధన. అప్పటికే ఆమెకు ఆ వయస్సు దాటి, ఆర్నెళ్లు పూర్తయింది. దీంతో ఏం చేయాలో పాలుపోని ఆమె చివరకు పదో తరగతికి సంబంధించి నకిలీ మార్కుల జాబితా తయారు చేయించి, అందులో తక్కువ వయస్సు ఉన్నట్లు సృష్టించడం దుమారం రేపుతోంది. దీంతో ఆమెను లింక్ సూపర్‌వైజర్‌గా ఎంపిక చేయగా, అప్పుడే ఆమె విధుల్లోకి చేరిపోయారు. ఈ విషయం ఆ శాఖలోని కొందరు అధికారులకు తెలిసినా వారు తమకెందుకులే అని మిన్నకుండిపోవడం వెనుక వారి నిజాయితీని శంకించాల్సి వస్తోంది. నల్లమాడ మండలంలోనూ ఓ కార్యకర్త అన్ని అర్హతలు ఉన్నా ఎంపిక కాలేదు. ఆమె కంటే అటు సర్వీసులో, ఇటు చదువులో తక్కువ ఉన్న మరో వర్కర్‌ను ఎంపిక చేయడం అనేక విమర్శలకు తావిస్తోంది. ఓ అధికారిణి సహకారంతోనే తనకు అన్యాయం జరిగిందని ఆమె పలువురి వద్ద వాపోయినట్లు సమాచారం. ఇదే విషయాన్ని ఆమె నియోజకవర్గ ముఖ్య ప్రజాప్రతినిధి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆయన పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తానని ఆమెకు హామీ ఇవ్వడంపై ఆ శాఖలోనే చర్చ సాగుతోంది. ఇవి ఉదాహరణ మాత్రమే. ఇటువంటివి ఇంకా అనేకం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

సిబ్బంది కొరతతో ఇబ్బంది

కదిరిలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు రెండు ఉన్నాయి. పడమర ప్రాజెక్ట్ పరిధిలో కదిరి, ఓబుళదేవరచెరువు, అమడగూరు, నల్లమాడ, ముదిగుబ్బ మండలాలు వస్తాయి. వాటిలో మొత్తం 499 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో మెయిన్ 304 కేంద్రాలు ఉండగా, మినీ కేంద్రాలు 195 ఉన్నాయి. గ్రేడ్-1 సూపర్‌వైజర్లు ఆరుగురు ఉండగా, గ్రేడ్-2 సూపర్‌వైజర్లు ముగ్గురు ఉన్నారు. మరొకరు కాంట్రాక్టర్ సూపర్‌వైజర్ ఉన్నారు. కేంద్రాలు ఎక్కువగా ఉండగా, సూపర్‌వైజర్లు తగినంత మంది లేకపోవడంతో పర్యవేక్షణ ఇబ్బందిగా ఉండేది. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పుడు ఇన్‌చార్జ్(లింక్) సూపర్‌వైజర్లుగా 11 మందిని ఎంపిక చేశారు. కదిరి తూర్పు పడమర ప్రాజెక్ట్ పరిధిలో తలుపుల, తనకల్లు, నల్లచెరువు, గాండ్లపెంట, నంబులపూలకుంట మండలాలు వస్తాయి. వాటి పరిధిలో మొత్తం 363 కేంద్రాలు ఉండగా, అందులో మెయిన్ 258, మినీ కేంద్రాలు 105 ఉన్నాయి. గ్రేడ్-1 సూపర్‌వైజర్లు ముగ్గురు ఉండగా, గ్రేడ్-3 ఉన్నారు. మరొకరు డెప్యూటేషన్‌పై హిందూపురం ప్రాజెక్ట్‌లో పని చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లోనూ ఆరుగురిని లింక్ సూపర్‌వైజర్లుగా నియమించారు.

ఆశలపై నీళ్లు చల్లిన అధికారులు

ఏళ్ల తరబడి పదోన్నతులు లేకపోవడంతో అంగన్‌వాడీ వర్కర్లు జీవితాంతం వర్కర్లుగానే పని చేయాల్సి వస్తోంది. భవిష్యత్తులో సూపర్‌వైజర్లుగా పదోన్నతులు లభిస్తాయన్న ఆశతో చాలా మంది పని చేస్తున్నారు. అయితే ప్రభుత్వం లేనిపోని ప్రయోగాలు చేస్తూ అంగన్‌వాడీ వర్కర్ల జీవితాలతో చెలగాటమాడుతోంది. రెగ్యులర్ పోస్టులు భ ర్తీ చేయకుండా తాజాగా లింక్ సూపర్‌వైజర్ల నియామకం పేరుతో మరో కుట్రకు దారి తీసింది. అంగన్‌వాడీ వర్కర్‌గా పదేళ్ల అనుభవం కలిగి, 45 ఏళ్లలోపు వయసు కలిగిన వారు లింక్ సూపర్‌వైజర్లుగా దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధన పెట్టింది. అయితే ప్రభుత్వం అడిగిన అర్హతలు ఉన్న వారు చాలా మంది ఉండగా, వారిని కాదని అనర్హులను ఎంపిక చేయడం అర్హుల ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. కొందరు వయసు పైబడిన వారు, డిగ్రీ విద్యార్హతలు లేని వారు సైతం నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి లింక్ సూజర్‌వైజర్లుగా ఎంపికయ్యారనే ఆరోపణల నేపథ్యంలో కొందరు బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే ఒకరిద్దరు హైదరాబాద్‌కు వెళ్లొచ్చినట్లు కూడా తెలుస్తోంది.

అధికారుల నిజాయితీపై అనుమానాలు

తమకు అన్ని అర్హతలు ఉన్నా తమను కాదని, తమకంటే తక్కువ విద్యార్హత, ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎలా ఎంపిక చేశారంటూ కొందరు కార్యకర్తలు సీడీపీఓలను నిలదీసినట్లు తెలుస్తోంది. అయితే వారు సరైన సమాధానం చెప్పకుండా 'అదంతా మా చేతుల్లో లేదు. పీడీ చేశారు. ఆయన్ను అడుక్కోపోండంటూ' దబాయించినట్లు చర్చ సాగుతోంది. తమపైకి రాకుండా అంతా పీడీపైనే భారం వేసి చేతులు దులుపుకుంటున్నారని సమాచారం. ఉన్నతాధికారులు సైతం ప్రాజెక్ట్ అధికారిణులు, కొందరు సూపర్‌వైజర్ల సహకారంతోనే అనర్హులను ఎంపిక చేశారనే ఆరోపణలు లేకపోలేదు.

సమగ్ర విచారణకు డిమాండ్

కదిరి పడమర ప్రాజెక్ట్‌లో దొంగ సర్టిఫికెట్లు సమర్పించి లింక్ సూజర్‌వైజర్లుగా ఎంపికైన వారి విషయంలో పూర్తిస్థాయి విచారణ జరపాలని, వారు ఎక్కడెక్కడ, ఏయే సంవత్సరాల్లో చదివారో తేల్చాలని బాధిత అంగన్‌వాడీ వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. అసలు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎలా భర్తీ చేస్తారని కూడా వారు ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన లింక్ సూపర్‌వైజర్ల ఎంపిక వ్యవహారంపై నీతి, నిజాయితీ, నిబద్ధతతో సమగ్రంగా విచారణ జరిపితే ఇంకెంత మంది నకిలీలు ఉన్నారో తేలుతుందని కూడా అంటున్నారు.

మేము నీళ్లు తాగమా..?

పెనుకొండ మనంప్రతినిధి : 'ఏడాదిగా తాగునీటికోసం అష్టకష్టాలు పడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగి వేసారిపోయాం. గుక్కెడు నీటి కోసం తపించి పోతున్నాం. పక్కనే గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పట్టణాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. మేము నీళ్ల తాగమా..మాకు అవసరాలు ఉండవా' అంటూ కురుబవాండ్లపల్లికి జన్మభూమి-మాఊవు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లుతున్నా మండల అధికారులను అడ్డగించి, రోడ్డుపై బైఠాయించిన సంఘటన పెనుకొండ మండలం హరిపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో మార్చినెల నుంచి నీటి కష్టాలు పడుతున్నామన్నారు. భూగర్భజలాలు అండుగంటిపోవడంతో బోరు నుంచి నీల్లు రాలేదని, అందులో ఉన్నా మోటారును స్థానికి ప్రజాప్రతినిధులు తీసుకుని వేరే చోటు బిగించుకున్నారని ఆరోపించారు. నీటి కోసం ఏ ప్రజాప్రతినిధుకూడా స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పెనుకొండకు నీరు సరఫరా చేస్తున్నారని, ఆ పైపుల నుంచి గ్రామానికి నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జెడ్పిటీసీ నారాయణస్వామి ప్రజలతో మాట్లాడుతూ ఆపైపు నుంచి నీరు ఇవ్వడం కుదరదని, కొంచెం ఆలస్యంగా గ్రామానికి పైపు లైను ద్వారా నీరు అందించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అయినప్పటికీ ప్రజలు ససేమిరా అన్నారు. అందుకు గ్రామంలో నీటి వనరులను గుర్తించాలని, అక్కడ బోరు వేయించి ఇస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

ఫిబ్రవరి నుంచి కియాలో ఉద్యోగాలు

మొదటిపేజి తరువాయి..



కలెక్టర్‌తో చర్చిస్తున్న కియా ఎండి షిమ్

యువతను ఉద్యోగాల్లోకి తీసుకునే ప్రక్రియ నిర్వహించబడుతుందన్నారు. జెఎన్‌టియు, ఎస్‌కెయు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు.

జనవరి 29 నుంచి ఫిబ్రవరి 9 వరకు సామాజిక సేవలో భాగంగా 80 మంది కొరియన్ విద్యార్థులు హ్యాపీమున్ పేరుతో పెనుకొండ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. పెనుకొండ సమీపంలో మౌలిక వసతులు, ఆస్పత్రులు, పి,హెచ్,సిలు, సబ్‌సెంటర్లు, నీటి సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించి అవసరాలను గుర్తించాల్సిందిగా ఆర్డీలో రామ్మూర్తిని కలెక్టర్ ఆదేశించారు. సామాజిక బాధ్యతలో భాగంగా వీటిని పూర్తి చేసేందుకు కొరియన్ ప్రతినిధులు చొరవ చూపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా వారు ప్రదర్శిస్తారన్నారు. ఆర్డీటీ సంస్థతో ఈ అంశంపై చర్చించాల్సిందిగా కలెక్టర్ కొరియన్ ప్రతినిధులకు సూచించారు. ఆర్‌వోబీ, సర్వీస్‌రోడ్డు, కెనాల్, తదితర పనుల్లో పురోగ తిపై కూడా కలెక్టర్ చర్చించారు. సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరిస్తా మని ఆయన హామీ ఇచ్చారు. 18 కియా అనుబంధ సంస్థలు రానున్నాయని, ఇందులో 4 సంస్థలు త్వరలో వస్తాయని కలెక్టర్ వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, కొరియన్ కంపెనీ వైస్ ప్రసిడెంట్ జీమ్, ఇంజనీరింగ్ హెడ్ కిన్, లీగల్ అడ్వైజర్ లీ, పరిశ్రమ శాఖ జియం సుదర్శన్ బాబు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నాగేశ్వరరావు, మానిటరింగ్ అధికారి రంజిత్, పెనుకొండ ఆర్డీవో రామ్మూర్తిలు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

యజమానులపై చర్యలకు ఆదేశించిన కలెక్టర్

పెనుకొండ, జనవరి 3, మనంప్రతినిధి : పెనుకొండ మండల పరిధిలోని యర్రమంచి, గుట్టూరు, పెనుకొండలో ప్రభుత్వ నిబందనలకు వ్యతిరేకంగా వెలసిన అక్రమ లేఅవుట్లను బుధవారం జిల్లా అధికారులు పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి పెనుకొండ, వెంకటరెడ్డిపల్లి, యర్రమంచి, గుట్టూరు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. ఏడాది కాలంగా పంచాయతీల పరిధిలో లేఅవుట్లకు ఇచ్చిన అనుమతుల వివరాలు మూడు రోజుల్లోపల ఇవ్వాలన్నారు. ఎక్కడైన అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే చర్చలుతీసుకుంటామని హెచ్చరించారు. పెనుకొండ, గుట్టూరు తదితర ప్రాంతాల్లో వెలసని అక్రమ లేఅవుట్లను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి మోహన్ కుమార్, డిఎల్‌పిఓ శ్రీనివాసులు, ఈఓపిఆర్‌డి సుమనజయంతి, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.



ఫోటో:పికెడి4. అక్రమ లేఅవుట్లను పరిశీలిస్తున్నా జిల్లా అధికారులు

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

మున్సిపల్ ఛైర్ పర్సన్ జ్యోతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ జ్యోతి

రాయదుర్గం అర్బన్, జనవరి 03, మనంన్యూస్ : పట్టణంలోని 3,4,5,6వ వార్డులలో బుధవారం జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జన్మభూమి – మా ఊరు కార్యక్రమం ప్రజల వద్దకు ప్రజల సమస్య పరిష్కార నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల భాగ స్వాములు అయి మీ సమస్యలను ఇక్కడే పరిష్కరించడానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. రేషన్ కార్డులు, గృహ నిర్మాణం, పింఛన్లు, మరుగుదొడ్లు, ఆరోగ్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు, మున్సిపల్ కొత్త నీటి కుళాయిల నిమిత్తం, ఇంటి పన్నులు, సంఘాల సభ్యుల లోన్స్ మంజూరు, సంఘాల బలోపేతానికి ఆర్థికంగా ఉండుటకు మెప్మా స్టాల్స్ ద్వారా ఆర్థిక భరోసా, హౌసింగ్ ఫర్ ఆల్ ద్వారా 1307 ఇళ్లకు సంబంధించి సమస్యలపై ఈ జన్మభూమి కార్యక్రమంలో పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ వెంకటేశులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిప ల్ కమీషనర్, మున్సిపల్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యాక్రాంతి జ్యోతి

సావిత్రిబాయి పూలే జయంతి



హెచ్ఎం రుషేంద్రమణిని సన్మానిస్తున్న హెచ్ఎంలు

బ్రహ్మసముద్రం, జనవరి 03, మనం న్యూస్ : చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రీ బాయి పూలే 186వ జయంతి వేడుకలు మండలంలోని ఎంఆర్సీలో ఘనంగా నిర్వహించారు. సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లికార్జున మాట్లాడుతూ.. మనదేశంలో కులమతాలకు అతీతంగా చదువును అందించిన పూలే దంపతుల త్యాగం, ధైర్యం, పట్టుదల ప్రశంసనీయమని తెలిపారు. ఇంతమంది స్త్రీలు, శూద్రులు విద్యానభ్యసిస్తూన్నారంటే, ఉద్యోగాలు చేస్తున్నారంటే మూల పురుషుల త్యాగమని కొనియాడారు. సీనియర్ హెచ్ఎం రుషేంద్రమణిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండలంలోని హెచ్ఎంలు హరినారాయణ, రామమోహన్, రఘునాథ్, శ్రీవాణి, తులసి, గౌతమి, రాజన్న, సుధాబాయి, ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

చిత్రావతినదికి నీటి కేటాయింపు

- విన్నవించిన విప్ యామినిబాల
- ఒప్పకున్న సీఎం చంద్రబాబు నాయుడు
- కృతజ్ఞతలు తెలిపిన విప్ యామిని బాల



నీటి విడుదలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే

యల్లనూరు, జనవిరి 3, మనం న్యూస్ : మండలంలోని చిత్రావతి నధిపై ఆదారపడి ప్రజలు జీవనం సాగిస్తున్నారని. కోట్ల రూపాయలు విలువ చేసే త్రాగునీటి పథకాలు నధిలో ఉన్నాయని కావున ఈ ప్రాంత ప్రజలకు సాగు, త్రాగు నీరు అందాలంటె ఈ నది వారికి ఆధారమని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ యామినిబాల సీఎం చంద్రబాబుకు విన్నివించారు.బుదువారం పార్ణపల్లి రిజర్వాయర్ వద్దకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు మండల రైతాంగ సమస్యలపై విన్నవించడంతో పాటు గతంలో రిజర్వాయర్ నిర్మాణం సమయంలో దిగువ ప్రాంత రైతులకు ఎటువంటి నీటి కేటాయింపులు లేకుండ నిర్మించడం వలన మండలరైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున చిత్రావతినదికి నీటిని విడుదల చేసి మండలంలోని ప్రజల సమస్యను తీర్చాలని ఎంఎల్ఏ సీఎం చంద్రబాబుకు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి దిగువ ప్రాంతమైన యల్లనూరు మండలానికి అరటీఎంసీ నీటిని విడుదల చేయాలంటు అధికారులను ఆదేశించారు. దీంతో హర్షించిన ఎంఎల్ఏ, మండల నాయకులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికె గొడ్డుమర్రి డీప్‌కట్ట వద్ద నుండి లీకేజ్ అవుతున్న నీరు నదిలో మల్లాగుండ్ల వరకు చిన్నగా ప్రవహింస్తోందని. వీటికి తోడు సీఎం కేటాయించిన నీరు విడుదలచేస్తే మండలంలోని రైతులకు కొంతకాలంపాటు సాగు, త్రాగు నీటి కష్టాలు తీరుతాయని నాయకులు, ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నీటి విడుదల కోసం కృషి చేసిన ఎంఎల్ఏను మండల నాయకులు, ప్రజలు అభినందించడంతో పాటు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.



జన్మభూమిలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

రేషన్ డీలర్‌షిప్‌ను ఇప్పించండి

శింగవరం గ్రామంలోని రేషన్‌డీలర్‌షిప్‌ను గ్రామంలోని ఎస్సీలకు ఇప్పించాలంటు మండల ఎంఆర్‌పీఎస్ నాయకులు బుదువారం జన్మభూమి–మాఊరు కార్యక్రమానికి హాజరైన ఎంఎల్ఏ,విప్ యామినిబాలను అడిగారు. దీంతో గ్రామ సభలో కొద్దిసేపు గ్రామస్తులకు,ఎంఆర్‌పీఎస్ నాయకుల మధ్య గందర గోళం నెలకొంది. ఈ తరుణంలో ఎంఎల్ఏ యామినిబాల గ్రామ సభను నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలపై ప్రసంగించారు. అలాగే దంతలపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఏ చంద్రన్న బీమా బాండ్లను బాదితులకు అందజేశారు, విధ్యార్థుల స్కాలర్‌షిప్‌ల చెక్కులను పంపినీ చేశారు.శింగవరం గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానులకు అబ్దిదారులకు పంపినీ చేశారు. అనంతరం రెండు గ్రామాల్లో ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బోగాతినారాయణరెడ్డి, కల్లూరు ప్రతాప్‌రెడ్డి, వాసాపురం బాబు, శింగవరం మోహన్‌నాయుడు, దంతలపల్లిలో సర్పంచు విజయబాస్కర్‌రెడ్డితో పాలు పలు గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చిత్రావతి నీటి విడుదలకు తరలిన నాయకులు

యల్లనూరు, జనవరి 3, మనం న్యూస్: మండలంలోని చిత్రావతినధికి నీటి విడుదల కోసం బుదువారం మండల టీడీపీ నాయుకులు బోగాతి నారాయణరెడ్డితో పాటు పలు గ్రామాల నాయకులు, ప్రజలు బారీ ఎత్తున పార్ణపల్లి రిజర్వాయర్ వద్దకు తరలి వెల్లారు. బుదువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్ణపల్లి రిజర్వాయర్ వద్దకు రానుండటంతో దిగువ ప్రాంతమైన మండలంలోని చిత్రావతి నధికి నీటి విడుదల కోసం ముఖ్యమంత్రిని అడిగేందుకు రిజర్వాయర్ వద్దకు తరలి వెల్లారు. మండలంలోని చాలా గ్రామాలు చిత్రావతి నధిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని. పార్ణపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మాణ సమయంలో దిగువ ప్రాంతానికి ఎటువంటి నీటి కేటాయింపులు జరపలేదని దీంతో రిజర్వాయర్ నిర్మించిన తరువాత దిగువ ప్రాంతానికి నీరు రాకపోవడంతో మండల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వేసవి వచ్చిందంటే ప్రతి గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తోందన్నారు. రిజర్వాయర్ నుండి దిగువ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తె ఈ సమస్యలన్నిటికి పరిష్కారం దొరుకుతుందని మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ బోగాతి నారాయణరెడ్డి అన్నారు. అందుకే దిగువ ప్రాంతానికి నీటి కేటాయింపుల కోసం ముఖ్యమంత్రిని అడిగేందుకు వెలుతున్నామన్నారు.



ముఖ్యమంత్రిని కలిసేందుకు వెలుతున్న మండల నాయకులు.

జన్మభూమి సాక్షిగా సర్పంచ్, కన్వీనర్ వాగ్వాదం



జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్, కన్వీనర్ వాగ్వాదం

గోరంట్ల, జనవరి 3 మనం న్యూస్: మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ ప్రత్యేకాధికారి రత్నం అద్యక్షతన ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమంలో బాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి గ్రామ పంచాయతీ సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న తీరుపై అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మండల కన్వినర్ సోమశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమ లు తీరుపై ఇప్పటికే హిందూపురం పార్ల మెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప, కమ్మవా రిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశారని, అయితే పనులు విషయంలో జాప్యం జరుగుతోందని జిఎస్‌టి తదితర కారణాల వల్ల నిలిచి పోయిందన్నారు. ఎమ్మెల్యే బికె పార్ధసారధి కూడా తారురోడ్డును మంజూరు చేశారని తెల్పడంతో సర్పంచ్ సుధాకర్‌రెడ్డిమంజూరు చేస్తే పనులు జరగాలి కదా అంటూ ప్రజా ప్రతినిదులకు కౌంటర్ ఇవ్వడం మంచిది కాదని, ఇరువురు అధికారులు, ప్రజల ఎదుటే వాగ్వివాదానికి దిగారు. అలాగే సమస్యలు పరిష్కరించాలికాని సాకులు చెప్పకూడదని, కౌంటర్లు ఇవ్వడం మంచి దికాదన్నారు. దీంతో మండల కన్వీనర్ కమ్మవారిపల్లి గ్రామానికి ఎన్నికలలోపు ప్రభుత్వం ద్వారా రోడ్డు నిర్మాణం పూర్తిచేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు అడుగడానికి కూడా రామని, ప్రకటించారు. దీంతో సుబ్బారెడ్డి తదితరులు కలుగజేసుకొని నచ్చజెప్పారు. దీంతో కొంతసేపు ఇరువురు శాంతించారు.

ప్రజా సమస్యలపై సవతి ప్రేమ చూపొద్దు



అధికారుల తీరుపై మాట్లాడుతున్న సర్పంచ్ సుధాకర్ రెడ్డి



లబ్దిదారులకు ఇళ్ల స్థల పట్టాలు మంజూరు చేస్తున్న దృశ్యం

జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ రెడ్డి

గోరంట్ల, జనవరి 3 మనం న్యూస్: లబ్దిదారులు, ప్రజల విషయంలో అధికారులు, సవతి ప్రేమ చూపద్దండి, అర్హులకు న్యాయం చేయండి అని సర్పంచ్ సుధాకర్ రెడ్డికోరారు. 5వ విడుత జన్మభూమి కార్యక్రమంలో బాగంగా రెండవరోజు అయిన బుధవారం కమ్మవారిపల్లి, గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాల్లో అయిన సమస్యలు తెలిపితే పరిష్కారం అవుతాయన్న ఉద్దేశంతో గత జన్మభూమి కార్యక్రంలో మూడేళ్ల క్రితం తాగునీటి సమస్య పరిష్కారంకోసం అధికారుల దృష్టికి, ఎమ్మెల్యే, ఎంపిలకు అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. అలాగే గ్రామానికి దాదాపు 2 కిలోమీటర్లకుపైగా రావాలన్న గుంతలమయం, కంకర తేలిన రోడ్డుతో గ్రామంలోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నాలుగు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలకు రావడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. అయితే ఎంపి నిధుల కింద సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి మంజూరైన కొన్ని కారణాల వల్ల మకాలయాపన జరుగుతోదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా జరుగలేదన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగావుందని 2015లో అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వాలని కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లు ఫిర్యాదు చేశామన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు సరైన సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు. దీంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండాపురం పిహెచ్‌సికి కమ్మవారిపల్లి పంచాయతీకి చెందిన రో గులు, వెళ్లాలని తెలుపుతున్నారని అయితే దాదాపు 15కిలోమీటర్ల పైబడి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని గోరట్ల పి హెచ్‌సికి వెళ్లే అవకాశం కల్పించాల్నారు. ప్రధానంగా గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికికాన్పులకోసం వెళితే అరగటకూడా చూడకుండా హిందూపురంకు పంపుతున్నారని అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. కమ్మవారిపల్లి సబ్‌సెంటర్ అందుబాటులో లేకపోవడంతో పాటు మందులు లేవని వెనక్కి పంపుతున్నారన్నారు. 18 మంది ఇళ్లులేని వారికి దరఖాస్తు చేసుకుంటే 14 మంజూరయ్యాయన్నారు. మిగిలిన వారికి అన్యాయం చేశారన్నారు. కమ్మవారిపల్లితో పాటు ఎముకలగుట్లపల్లి, చొండూరు వాండ్లపల్లి, ఎర్రయ్యగారిపల్లి గ్రామంలో స్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ప్రభుత్వం భూమి కేటాయించడంతో పాటు ప్రస్తుతం వున్న స్మశాన వాటికకు వెళ్లడానికి రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. కౌలురైతు లవిషయంలో బ్యాంకర్లు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారికి ఎలాంటి సమాదానం ఇవ్వకుండా వెనక్కి పంపుతున్నారన్నారు. అర్హులకు పథకాలు అందడంలో జాప్యం జరుగుతోందన్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషిచేయాలన్నారు. దీంతో ప్రత్యే కాధికారి రత్నం, ఇఓఆర్‌డి అంజినప్పలు మాట్లాడుతూ ఇప్పటికే 8 రేషన్ కార్డులు మంజూరయ్యాయని, 14 ఇళ్లు మంజూరు కాగా 40 ఇళ్లు అప్‌లోడ్ చేశాయన్నారు. చంద్రన్న బీమా పథకంలో బాగంగా అర్హులైన వారి కుటుంబాల విద్యార్థులకు 107 మందికి స్కాలర్‌షిప్‌లు రూ.200చొప్పున మంజూరయ్యాయన్నారు. అలాగే చంద్రన్న బీమాలో బాగంగా 2.5లక్షలు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాద్యక్షులు భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర సోమశేఖర్, పట్టాభిరాయయ్య, తహశీల్దార్ మసూద్‌వలి, మెడికల్ ఆఫీసర్ బండిరాజా, ఆర్‌ఐ నాగేంద్ర, ఎపిఎం వెంకటనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల సౌభాగ్యవతి, ఎన్‌జిఓ సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు సుబ్బారెడ్డి, మెడికల్ సీన, తదితరులు పాల్గొన్నారు.

‘జన్మభూమి’ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయశాఖ జేడీ శ్రీరాములు

చెన్నేకొత్తపల్లి, జనవరి 3 మనం న్యూస్: ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి-మాఊరు కారక్యక్రమాన్ని రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ జెడి శ్రీరామమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని ప్యాడింటి గ్రామంలో ఎంపిడిఓ రామాంజినాయక్ ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎంపిపి అంకి అమరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పథకాలకు అర్హత వుండి సంక్షేమ పథకాలు అందని వారు కూడా జన్మభూమిలో దరఖాస్తులు చేసుకోవాలని రేషన్‌కార్డులు, పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి, మండల టిడిపి కన్వీర్ రామకృష్ణారెడ్డి, ప్రత్యేకాధికారి సతీష్, డిప్యుటి తహశీల్దార్ వర ప్రసాద్, ఆర్‌ఐ హరిప్రసాద్, ఇరిగేషన్ ఎఇ మురళి, మండల జనరల్ సెక్రటరీ విజయ్ తోపాటు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి

చెన్నేకొత్తపల్లి, జనవరి3 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, రైతులు ప్రతి ఒక్కరికి వివిద రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను గ్రామాలలో అభివృద్ధి పరుచాలన్న సదుద్దేశంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బుధవారం మండలంలోని నాగసముద్రం గ్రామంలో తహశీల్దార్‌నాగరాజు నాయకత్వంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలకు సంక్రాంతి కానుకలను అందించారు. ప్రజల నుండి రైతుల నుంచి ఈ కార్యక్రమంలో ధర్మవరం మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ దండు ఓబులేషు, సర్పంచ్ నాగరాజు, హౌసింగ్ ఎఇ లక్ష్మినారాయణ, తహశీల్దార్‌నాగరాజు, ఎంఇఓ రాజశేఖర్, ఎసిడిపిఓ లీలా విజయకుమారి, ఇఓఆర్‌డి విజయలక్ష్మి, మండల పశువైద్యాధికారి శివకుమార్, ఎఇ రఘునాథ్‌తోపాటు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం



పత్రాలు అందిస్తున్న అధికారులు

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి

చెన్నేకొత్తపల్లి, జనవరి మనం న్యూస్: మండలంలోనిఓబులంపల్లిగ్రామంలో బుధవారం ఘనంగా అయ్యప్పస్వామి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వామి రాములప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప స్వాములతో కలిసి భక్తిశ్రద్ధలతో మహాపడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో అన్నిదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు.





అయ్యప్పనూ ఊరేగిస్తున్న స్వాములు

రెండు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం



క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు

పుట్లూరు, జనవరి 3, మనం న్యూస్: మండలంలోని కడవకల్లు, శనిగల గూడూరు గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. శనగల గూడూరులో తాహశీల్దార్ పుల్లన్న ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించగా పలువురు వృద్ధులు పింఛన్లకోసం, ఎన్‌టీఆర్ గృహాల కోసం పలువురు లబ్ధిదారులు అధికారులకు వినతి పత్రాలను అందచేశారు. జన్మభూమి స్టేట్‌అబ్జర్వర్ ఆర్‌అండ్‌బీ సీఈం సోమశేఖర్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన జాబ్‌కార్డులను, పట్టాదారు పాసుపుస్తకాలు, చంద్రన్న బీమా బాండ్లు, విధ్యార్థుల స్కాలర్‌షిప్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని విద్యార్థులచే ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ మధుసూదన్, ఎంఈఓ శ్రీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాదాకారి శ్రీనివాసులు, డీటీ సురేష్‌బాబులు పాల్గొన్నారు. ఎస్ఐ సురేష్‌బాబు ఎటువంటి సంఘటనలు జరుగకుండ బందోబస్తు నిర్వహించారు.

నిలదీతలు.. నిరసనలు!

భూ పరిష్కారంపై తహసీల్దార్‌ను నిలదీసిన కురవళ్లి గ్రామస్తులు

బొమ్మనహాల్, జనవరి 03, మనం న్యూస్: మండల పరిధిలోని కురవళి, సిద్దారాంపురం గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సర్వశిక్ష అభియన్ స్పెషల్ అధికారి మురళి బాలకృష్ణా, మండల నోడల్ అధికారి సనావుల్లా ముఖ్యఅతిధులుగా హజరైయ్యారు. కురవళ్ళి గ్రామంలో ఈశ్వరుని దేవాలయం భూమి 84డి సర్వే నెంబర్‌లో 10 ఎకరాల భూమి 2004 సంవత్సరంలో గత తహశీల్రా విష్ణువర్ధన్‌రెడ్డి గ్రామ పూజారి చంద్రన్నకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేశారని దేవాలయ పూజారి పేరిట పట్టా పాసుపుస్తకం మంజూరు చేయడం వలన కురవళ్ళి గ్రామస్తులైన ఈశ్వరుని దేవదాయ శాఖ అధ్యక్షులు కుబేరగౌడు, ఎంపీటీసీ జయరాంరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, రాజారెడ్డిలు గతంలో కోర్టులో క్లైయిమ్ సమస్యగా రిట్ చేశారు. కాకపోతే కోర్టులో సమస్య విచారణ జరగక ముందే ఇప్పుడున్న తహశీల్దార్ శివయ్య వన్ బీ, అడంగల్‌లో పూజారి పేరిట ఆన్‌లైన్ నమోదు కాబడిందని గ్రామంల్లో పూజారి అవినీతిని బయటపెట్టి గ్రామస్తులందరు కలిసి మరొక్క పూజారిని నియమించుకొని దైవ దీపారాధాన నెలసరి జీతం ఇస్తున్నారు. భూ సమస్యను పరిష్కరించాలని కార్యక్రమంల్లో గ్రామస్తులు పట్టుబట్టారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ క్లైయిమ్ అర్జీ ఇచ్చుకుంటే గ్రామ సమస్యను పరిష్కరిస్తా మని అన్నారు. సిద్దా రాంపురం గ్రామంల్లో సిద్దారాంపురం నుంచి కర్నాటక సరిహద్దు కమ్మరచేడు గ్రామానికి రోడ్డు గుంతులుగా మారిందని రోడ్డు మరమ్మ త్తులు చేయాలని గ్రామ సర్పంచ్ పెద్ద రామన్న జన్మభూమికి హజరైన నోడల్ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంల్లో పింఛన్లు, ఎన్టీఆర్ ఇల్లు గోల్‌మాల్ జరిగాయని సిద్దారాపురం గ్రామస్తులు కార్యక్రమంలో విన్నవిస్తూ న్యాయం చేయాలని కోరారు. కురవళ్ళి గ్రామంల్లో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కార్యక్రమానికి విచ్చేసిన తహశీల్దార్ శివయ్య, నోడల్ అధికారి సనావుల్లా, ఇవోఆర్డీ కొండయ్య, ఎంపీడీఓ భీమప్ప, వ్యర్థ పదార్థాల స్థలానికి భూమి పూజ చేశారు. అలాగే త్రాగునీటి బోరుకు పూజ చేసి ప్రారంభించారు. గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్లు స్టాల్స్, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సమస్యలపై అర్జీలను ప్రజలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వీఆర్‌ఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఏపీఓ మహేశ్వర, ఏపీయం రియాజ్ బేగ్, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న అధికారులు

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిందే!

అధికారులు, పాలకుల తీరుపై మండిపడ్డ ప్రజలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డు చైర్మన్



మానిరేవు గ్రామ జన్మభూమిలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

కళ్యాణదుర్గం, జనవరి 03, మనం న్యూస్: అర్హత ఉన్నప్పటికీ రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ అందలేదని మానిరేవు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు,పాలకుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం మండలపరిధిలోని మానిరేవు, బోరంపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ చౌలా మల్లికార్జున, ఎంపీపీ మంజులా కొల్లప్ప, తహశీల్దార్ శ్రీనివాసులు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. మానిరేవు గ్రామంలో సుమారు 70 మంది రైతులకు ఇన్‌పుట్‌సబ్సీడీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరునెలలుగా వ్యవసాయశాఖ ఏఓ , ఏడీ, ఏఈఓలు చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని ఎర్రిస్వామి, రాజ, రామాంజినేయులు, రమేష్, గోవిందప్ప తదితరులు ప్రజాప్రతినిధులకు, అధికారులను నిలదీశారు. అనేకసార్లు పట్టాదారు పాసుపుస్తకం తదితర నకలుకాపీలను అందజేసినా స్పందించే నాథులే కరువయ్యారని గందరగోళం సృష్టించారు. సుమారు గంటపాటు ఆందోళన చేపట్టి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన మల్లికార్జున రైతులను సముదాయించి చర్చించారు. సాంకేతిక లోపం కారణంగానే ఇన్‌పుట్‌సబ్సీడీ మంజూరులో జాప్యం జరిగిందని సర్దిచెప్పారు. అర్హత ఉన్న ప్రతి రైతు పేరు మంజూరు జాబితాలో ఉందని, జాబితాను చూపించారు. జన్మభూమి అనంతరం ఇన్‌పుట్‌సబ్సీడీ అందేలా చర్యలు చేపడతామని తహశీల్దార్ శ్రీనివాసులు, ఏఓ శ్రావణ్‌లు హామీ ఇచ్చారు. పింఛన్లు, రేషన్‌కార్డుల, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉపాధిబిల్లులు , ఎన్‌టీఆర్ గృహాలు తదితర సమస్యలకు సంబంధించి 33 ఫిర్యాదులు అందాయి.

బోరంపల్లిలో....

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో ప్రజాసమస్యలు వెల్లువెత్తాయి. మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, ఎంపీడీఓ షాహిన్‌షా, సర్పంచు సాకమ్మ, ఉపసర్పంచు శోబారాణి తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. పాఠశాల భవనం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, స్థానికులు వాపోయారు. బోరంపల్లి-ముదిగల్లు రోడ్డు పనులు మంజూరు చేయాలని ఇదివరకు జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అనేకసార్లు విన్నవించినా పట్టించుకునే నాథులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, రేషన్‌కార్డులు, ఫించన్లు తదితర సమస్యలు అధికంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. ఇందుకు స్పందించిన మార్కెట్‌యార్డు చైర్మన్, ఎంపీడీఓలు గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సత్వరమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న సెక్రటరీ నందిని

మరుగుదొడ్లు నిర్మించని వారికి పెన్షన్ నిలిపివేత

బ్రహ్మసముద్రం, జనవరి 03, మనం న్యూస్: మండలంలోని ఎర్ర కొండాపురం గ్రామంలో బుధవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐహెచ్‌హెచ్‌ఎల్ స్పెషల్ ఆఫీసర్ ఓబుళపతి పంచాయితీ సెక్రటరీ నందని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబుళపతి మాట్లాడుతూ.. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించని వారికి పెన్షన్ నిలిపి వేస్తున్నామని తెలియజేశారు. నెలలోపల మరుగుదొడ్లు నిర్మిస్తే వారికి మొత్తం చెల్లిస్తామని అప్పటి వరకు పెన్షన్ నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామన్న, వెలుగు మహిళా సంఘం అధ్యక్షురాలు సుజాత, గిడ్డమ్మ, జన్మభూమి కమిటీ అధ్యక్షులు మల్లికార్జన పాల్గొన్నారు.

పాముదుర్తి గ్రామంలో 'జన్మభూమి-మా ఊరు'

బుక్కపట్నం, జనవరి 3 మనం న్యూస్: ఐదవ విడుత జన్మభూమి కార్యక్రమం పాముదుర్తి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జయలక్ష్మి అధ్యక్షత నిర్వహించారు. గ్రామంలోని సమస్యలు మా దృష్టికి తీసుకురావాలని మీకోసమే జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు కోరారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఈ కార్యక్రమంలో ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఏ డిపార్ట్‌మెంట్ అయిన ప్రజల వద్దకు పాలన అన్నట్లు వెళ్లాలని, సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ విజయలక్ష్మి సూచించారు.

గౌనివారిపల్లిలో 'జన్మభూమి - మా ఊరు'

గోరంట్ల, జనవరి 3 మనం న్యూస్: మండలంలోని గౌనివారిపల్లి, మలసముద్రం గ్రామ పంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఆజాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొనాలని ఆయన కోరారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా



ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం టౌన్, జనవరి 3 మనంన్యూస్ : జిల్లాలోని బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జాన్సన్‌బాబు డిమాండ్ చేశారు. నగరంలోని రుద్రంపేటలో ఉన్న బీసీ సంక్షేమ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరవుకు నిలయమైన అనంతపురం జిల్లాలో ఎక్కువ మంది పేద విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్‌సమెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా దాదాపు 67,285 మంది బీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంత వరకు కేవలం 47,752 మంది విద్యార్థులకు మాత్రమే స్కాలర్‌షిప్‌లను మంజూరు చేశారని, మిగిలిన 19,533 మందికి మంజూరు చేయలేదని విమర్శించారు. విద్యాసంవత్సరం ముగుస్తున్నప్పటికీ నేటికీ స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్లు విడుదల కాకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకంగా మారిందన్నారు. వీటి మంజూరులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే పెండింగ్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే మంజూరు చేయకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆయన స్పందిస్తూ.. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్షులు విష్ణు, కార్యదర్శులు కుళ్లాయప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహ, వినోద్, సమీర్, ఫయాజ్, నాగేంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఏపీ మహిళా సమాఖ్య నివాళి



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళలు

అనంతపురం టౌన్, జనవరి 3 మనంన్యూస్ : మహిళా ఉద్యమ నాయకురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక నీలం రాజశేఖరరెడ్డి భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మీ, పద్మావతిలు మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల మహిళలను సావిత్రిబాయి పూలే ఎంతో ప్రోత్సహించిందన్నారు. పురుషులు మాత్రమే చదువుకోవాలనే ఆ రోజుల్లో మహిళలకు కూడా చదువు ఎంతో అవసరమని నినదించారన్నారు. జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాల మహిళల చదువుకోవడం కోసం దాదాపు 52 పాఠశాలలను ఏర్పాటు చేసిందని కొనియాడారు. ఆధిపత్య కులాల ఆరాచక శక్తుల నుంచి ఎన్నో దాడులకు, అరాచకాలకు, హింసకు వ్యతిరేకంగా నిలబడి ఎదుర్కోవడం జరిగిందన్నారు. మానవ హక్కుల గురించి, సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరిచిందని కొనియాడారు. ఆమె ఒక రచయిత్రి అని, భారతదేశంలో మొట్టమొదట ఉపాధ్యాయురాలైన ఆమె మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన మహిళ అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితోనే నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు చిరంజీవమ్మ, సహాయ కార్యదర్శులు ఆశాబీ, అరుణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఖుర్షీదా, జయలక్ష్మీ, మహిళా సమాఖ్య సభ్యులు లక్ష్మీదేవి, సరోజమ్మ, కుళ్లాయమ్మ, కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు, స్థానిక సమస్యలపై నిలదీయండి

సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు



మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు

అనంతపురం, జనవరి 3 మనంన్యూస్ : టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి – మా ఊరు కార్యక్రమాల్లో ఎన్నికల హామీలు, స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ నిలదీయాలని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు నగర ప్రజలకు, సీపీఐ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన సీపీఐ నగర సహాయ కార్యదర్శులు అల్లీపీరా, రమణలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 ఎన్నికల ముందు టీడీపీ ప్రజలకు అనేక హామీలను గుప్పించిందన్నారు. ముఖ్యంగా ఇళ్లు లేని ప్రతి పేదవాడికి సొంతింటిని నిర్మించి ఇస్తామని, 60 ఏళ్లు నిండిన వృద్ధులకు పింఛన్లు ఇస్తామని, మహిళా గ్రూపు సభ్యులకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, రూ.2కే ఎన్టీఆర్ సుజల స్రవంతి కింద 20 లీటర్ల మంచినీటిని అందిస్తామని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారే తప్ప ప్రజా సంక్షేమం పట్టడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని, కేవలం అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే కట్టబెడుతున్నారని మండిపడ్డారు. అనంతపురం నగరంలో నాలుగు సంవత్సరాల కాలంలో పారిశుద్ధ్యం లోపించడంతో నగరంలోని పలు కాలనీల్లో చిన్నారులు, ప్రజలు విష జ్వరాల బారినపడి మరణిస్తున్నా పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకోవడంలో నగరపాలక సంస్థ అధికారులు విఫలం చెందారన్నారు. జిల్లాకే పెద్దదిక్కుగా ఉన్న సర్వజన ఆసుపత్రిలో పేదలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు వైద్యం కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. నగరంలో ప్రతి డివిజన్‌లో సురక్షిత మంచినీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, నగరంలో చెన్నకేశవ మాన్యం, భాగ్యనగర్, చంద్ర రాజేశ్వరరావు, పార్వతమ్మ కాలనీల్లో ప్రజలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని అనేకమార్లు ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం కేవలం ప్రచారం కోసం జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందే తప్ప ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు. ఎన్నికల హామీలు, ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఎస్ఐ ఖాద్రీ

రాయదుర్గం అర్బన్, మనం న్యూస్: అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి ఖాద్రీ తెలిపారు. బుధవారం పట్టణంలోని గొందిబావి వీధిలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, మంటల్ని ఆర్పే పద్ధతులను ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వేలం పాటను అడ్డుకొన్న గ్రామస్తులు

కుందుర్పి, జనవరి 03, మనం న్యూస్: కుందురి మండల కేంద్రమైన కుందుర్పిలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గత ఏడాది నిర్వహించిన వేలం పాటలో గ్రామ సహజ వనరులైన చింతమానులు, భద్రగుంట మార్కెట్ సర్వర్ తోపు, తదితర వాటిని వేలం పాటలో దక్కించుకున్నవారు బకాయిలు చెల్లించే విషయం ఆర్థిక లావాదేవీలు నిశితంగా వివరించాలని గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శిని గ్రామస్తులు, వైసీపీ నాయకులు రాంమూర్తి, నరేష్, లక్ష్మన్న, బి బ్లాక్ పెద్ద ఓబులేష్‌లు నిలదీశారు. వేలంపాట లెక్కలు చెప్పి తీరాల్సిందేనని గ్రామస్తులు పట్టు పట్టగా సర్పంచ్ పొంతన లేని సమాధానం ఇవ్వడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వేలంపాటను గ్రామస్తులు అడ్డుకుని గత ఏడాది పాట పడిన వేలంపాటలో పాడిన వివరాలు మొండి బకాయిలు చెల్లించేంత వరకు వేలం పాటను ఆపివేయాలని హెచ్చరించారు. వేలం పాటలో డిపాజిట్ పాడటానికి నిర్ణీత రుసుం 24 మంది చెల్లించగా మొత్తం పంచాయితీ కార్యదర్శికి ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో జిన్నా ఓబులేష్, రాంమూర్తి, లక్ష్మన్న, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండుగలా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

మడకశిర, జనవరి 02, మనం ప్రతినిధి: ఎంపీయూపీ పాఠశాల బేగార్లపల్లిలో యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి. మారుతి ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ప్రభాకర్ నేతృత్వంలో పాఠశాలలో ఆనందంగా జరుపుకున్నారు. నవయుగ వైతాళిక సావిత్రి బాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆమె భారతీయ సంస్కృతిలో ఒక తొలి విద్యా మాణిక్యమని, సామాజిక మార్పు కోసం పాటు పడ్డారని కొనియాడారు. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి సమాజంలో స్త్రీలకు విలువ పెంచారు. ఇలాంటి మాతృమూర్తిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు సామాజిక మార్పు కోసం విలువలు, శీలం, పెంపొందించుకోవాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరాముడు, రామలింగయ్య, రామకృష్ణ, సుమ, లక్ష్మి, రాగమయి, గీతా, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

మండలంలోని గుండుమల కేజీబీవీ పాఠశాలలో మండల యుటీఎఫ్‌శాఖ ఆధ్వర్యంలో గుండుమల సర్పంచ్ చంద్రప్ప సమక్షంలో ఆధునిక భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ అధ్యక్షులు భూతన్న, ప్రధాన కార్యదర్శి జోగప్ప, స్టేట్ కౌన్సిలర్ నరసింహప్ప, జిల్లా కార్యదర్శి మాలింగప్ప, ఉపాధ్యక్షులు ఈశ్వరప్ప, శివన్న గిరిజమ్మ, యుటీఎఫ్ కామ్రేడ్స్ సీఆర్. రాజు, రంగయ్య, ఈరణ్ణ, రమేష్, వెంకట్రామ నాయక్, హనుమంతరాయప్ప, ముత్యాలప్ప, పాల్గొన్నారు.



సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో రక్తదాన కార్యక్రమం

మడకశిర, జనవరి 03, మనం ప్రతినిధి: డీఎంఅండ్‌హెచ్ఓ అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు జన్మభూమి - మా ఊరు, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోర్డ్ స్వచ్చంద సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో రక్త సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించి రక్తదాన ఉపయోగాలు గురించి వివరించారు. హెచ్ఐవీ పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు ఏఆర్‌టీ మందులు ఎక్కడ దొరుకుతాయి. హెచ్ఐవీ సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విషయాలపై ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వర్థనారాయణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్, నారాయణరెడ్డి, అంజి, పీడీ బాష, బోధన సిబ్బంది మెడికల్ ఆఫీసర్ నరేష్, రక్త సేకరణ రవాణ వాహన సిబ్బంది సోమశేఖర్, రాజు ఎల్‌టీ, సాయితేజ, వీరాంజినయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మడకశిర, జనవరి 03, మనం ప్రతినిధి: మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్సీ భవనంలో ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణలతా, అధ్యక్షులు జయరామిరెడ్డి, ప్రధాన కార్యదరిశ గవ్వల రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్స్ చలపతి, నరసింహుడు, ఫణిభూషన్‌ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. విద్య ద్వారానే ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యమని ఎమ్మెల్సీ తెలియజేశారు. కొత్త సంవత్సరంలో మంచి వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలో బోధన సాగుతుందన్నారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీ బకాయిలు, డీఏలు, 2017 బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్స్ నాగరాజు, తిమ్మారెడ్డి, జయరాం, రాంమూర్తి, మురళి, మాజీ ఎంఈఓ గోవిందప్ప, మహమ్మద్ రఫీ, లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ ...

మడకశిర మండల యుటీఎఫ్ శాఖ అధ్యక్షులు భూతన్న ఆధ్వర్యంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలు, యుటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగృహంలో ఎమ్మెల్సీ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జోగప్ప, జిల్లా కార్యదర్శి మాలింగప్ప, స్టేట్ కౌన్సిలర్ నరసింహప్ప, ఉపాధ్యక్షులు ఈశ్వరప్ప, శివన్న గిరిజమ్మ, కోశాధికారి మూడ్లగిరియప్ప, గౌరవ సలహాదారు ప్రభాకర్, రామక్రిష్ణ, నాయకులు ఓబన్న, ఆదినారాయణ, రాజు, మద్దిలేటప్ప, ఫణీంద్ర, ఉగ్ర, రంగనాథ్, హనుమంతరాయప్ప, లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వం పుచుకున్న

గార్మెంట్ యువకులు



రాయదుర్గం టౌన్, జనవరి 03, మనం న్యూస్: పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం 17, 30, 31 వార్డుకు సంబంధించిన గార్మెంట్ యువకులు నూతన సభ్యత్వం నమోదు చేసుకున్నారు. వార్డులో కౌన్సిలర్లు చేసే అవినీతిని చూడలేక పెదవాళ్లకి పథకాలు చెందాలన్న ప్రతి దానికి కౌన్సిలర్లకు ముడుపులు చెల్లించనదే పనులు జరగవని ఆవేదన వ్యక్తం చేశారు. పెదవాళ్ళకి న్యాయం చేయాలని ఉద్దేశ్యంతో సీపీఐ పార్టీని ఎంచుకొని పార్టీ క్రమశిక్షణకు, కార్యకలాపాలకు లోబడి ఉన్నామని వారు తెలిపారు.

గర్భవతులకు పసుపు కుంకుమ

మడకశిర, జనవరి 03, మనం ప్రతినిధి: మండల పరిధిలోని ఆమిదాల గొంది, ఆర్. అనంతపురం పంచాయితీలలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సామూహిక సీమంతాలు, 7వ నెలలో ఉన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు గాయితి మంజునాథ్ గర్భవతులందరికి ఒక్కొక్కరికి రూ. 100లు ప్రకారం పసుపు, కుంకుమ అందజేశారు. సర్పంచు గాయిత్రి మంజునాథ్‌ను ఐసీడీఎస్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. గర్భవతులకు పూలు, పండ్లు ఎంపీపీ బొజ్జప్ప, సర్పంచ్ గాయిత్రి మంజునాథ్, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఈవోఆర్డీ సుహాసిని, డిప్యూటీ తహశీల్దార్ శ్యామలమ్మ, వెటర్నరీ డాక్టర్ అమృత, వైస్ ఎంపీపీ, ఎంఈఓ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీసీస్ సూపర్ వైజర్ కమలమ్మ, మాలమ్మ, జయసుధ, కార్యకర్తలు విజయమ్మ, శ్రీదేవి, ఉమ, మమత, ఉషారాణి, ఆనందమ్మ, ఈశ్వరమ్మ, నాగలక్ష్మి, గోవిందమ్మ, ముద్దమ్మ, సుశీల, లక్ష్మిదేవి, రామంజమ్మ, లక్ష్మిదేవీలు పాల్గొన్నారు.

ఆశ్రమానికి విరాళం

మడకశిర, జనవరి 03, మనం ప్రతినిధి: మండల పరిధిలోని అమిదాల గొంది సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమానికి కర్నాటక రాష్ట్రం గుబ్బి పట్టానికి చెందిన కెఎస్ రాజేంద్ర బుధవారం వృద్ధాశ్రమానికి తనవంతు విరాళంగా రూ. 5116లు ఆశ్రమ అధ్యక్షులు తిమ్మారెడ్డికి అందజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. వృద్ధులకు ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. దాత కెఎస్ రాజేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. విరాళం డబ్బును వృద్ధాశ్రమ అభివృద్ధికి ఖర్చు పెడుతామని తిమ్మారెడ్డి తెలిపారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం



సభలో మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

రాయదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

మంత్రి కాలవ శ్రీనివాసులు



జ్యోతి వెలిగిస్తున్న మంత్రి

రాయదుర్గం, జనవరి 03, మనం ప్రతినిధి: రాయదుర్గం రూరల్ మండలంలోని గ్రామదట్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన రెండవ రోజు ఐదో విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర పౌర సంబంధాల, గ్రామీణ గ హ నిర్మాణ శాఖమంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలో ఫారం పాండ్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. అనంతర ం జ్యోతి వెలిగించి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం శ్రమిస్తున్నారన్నారు. రాయదుర్గం ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అందేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం అక్కడి నుండి డీ. హీరేహాల్ మండలం మురిడి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ.. ప్రజలు ఆనందంగా ఉంటేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లని ముఖ్యమంత్రి భావిస్తున్నారని, నిత్య కృషీవలుడైన చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టమన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికి అందించేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చిత్తశుద్ధిలో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి – మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మంత్రి ...

మంత్రి కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా పాఠశాల సహాయకుల అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నియోజకవర్గ తాలుకా అధ్యక్షులు తాటికొండ రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, ట్రెజరర్ రవికుమార్, కార్యవర్గ సభ్యులు అసిఫ్, దేవరాజ్, ఈశ్వరప్ప, సోము, అబ్దుల్ బారి, శ్రీనివాస్‌రెడ్డి, ఆజాద్, బడప్ప, సుబ్రమణ్యం, మంచి నాగరాజు, సతీష్, గోవిందనాయక్, శివానంద, మంజునాథ్, ఎర్రిస్వామి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, జనవరి 3 మనం న్యూస్: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. బుధవారం ఉదయం జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా కనగానపల్లి మండలం మామిళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. రెండవ రోజు ఆరోగ్యం – ఆనందం అనే అంశంపై గ్రామసభలో వైద్యపరమైన వివిధ రకాల చికిత్సలు, లబ్ధిపొందిన మహిళలతో మంత్రి మాట్లాడించి వారు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య పరిరక్షణకు అన్న అమృతహస్తం, శిశువులకు బాలామృతం, ఉచిత ఆరోగ్య చికిత్సలు చేయిస్తున్నామన్నారు. అలాగే తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవ, ఎన్టీఆర్ బేబీ కిట్లు, ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్సలు, మహాప్రస్థానం తదితర పథకాలు తెచ్చి పేద ప్రజలకు లబ్ధి కలిగిస్తున్నామన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరవని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఈ పథకం కింద ప్రతి ఒక్క లబ్ధిదారునికి రూ.15వేలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. గ్రామంలో 200 మరుగుదొడ్లు మంజూరు చేశామన్నారు. 80 మంది మాత్రమే మరుగుదొడ్లు బాగా నిర్మించుకున్నారని వారిని అభినందించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆత్మగౌరవం కాపాడుకునేలా మిగిలిన వారందరూ మరుగుదొడ్లు నిర్మించుకుని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్ది ప్రకటించాలన్నారు. పార్టీలకతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మామిళ్లపల్లి గ్రామంలో మూడు విడతల్లో రైతు రుణమాఫీ కింద 700 మందికి రూ.83.65 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద 765 మందికి రూ.1.72 కోట్లు అందించామన్నారు. గ్రామంలో డ్వాక్రా మహిళలకు రూ.2.80 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, దోబీ ఘాట్, అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేపట్టామన్నారు. మామిళ్లపల్లె పంచాయతీలో ఇప్పటి వరకు దాదాపు రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రచార రథాన్ని మంత్రి ప్రారంభించారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలిపే గీతాలను కళాకారులు ఆలపించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, స్కాలర్‌షిప్‌లు, ఇళ్ల మంజూరు, చంద్రన్న కానులకు చెందిన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. అనంతరం రైతు రథం పథకం కింద లబ్ధిపొందిన రైతులకు చెందిన మూడు ట్రాక్టర్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమం మధ్యలో మామిళ్లపల్లి 8వ తరగతి విద్యార్థినీ విద్యార్థులచే, కనగానపల్లి కేజీబీవీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. గర్భిణీ స్త్రీలకు మంత్రి సీమంతం చేసి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషలాఫీసర్ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరేరాంనాయక్, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అనిల్‌కుమార్, ఎంపీడీవో, సర్పంచ్ చంద్రకళ, ఎంపీపీ పద్మగీత, నాయకులు నెట్టెం వెంకటేష్, ఇతర ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న మంత్రి పరిటాల సునీత



సామూహిక సీమంతాల్లో పాల్గొన్న మంత్రి పరిటాల సునీత



జన్మభూమి కార్యక్రమంలో కుర్చీలు విసురుకుంటున్న టీడీపీ నేతలు

పచ్చ నేతల మధ్య రచ్చ.. రచ్చ!

కంబదూరు, జనవరి 03, మనం న్యూస్: మండలంలోని కర్తనపర్తి గ్రామ పంచాయితీ కేంద్రంల్లో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రఫిక్ అహమ్మద్, జెడ్పీటీసీ రామోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మినారాయణ, ఎంపీపీ దండ వెంకటేశులు, సర్పంచ్ శ్రీరాములు, ఎస్‌ఐ నరసింహులు ఎంపీడీఓ శివారెడ్డి, అగ్రికల్చర్ అధికారులు హాజరైయ్యారు. అయితే అధికార పార్టీకి చెందిన ఓ నేత కార్యక్రమానికి వచ్చేంత వరకు జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించ వద్దని మితువు పలికారు. అయితే ప్రజలు తమ సమస్యలను అధికారుకు తెలియజేస్తామంటే పోలీసులు అనుమతించలేదు. దీంతో ప్రజలు సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. దీంతో అగ్రహించిన ప్రజలు ప్రజాప్రతినిధులతో వాగ్వివాదం చోటు చేసుకుంది. మాటమాట పెరిగి కూర్చీలు గాలిలోకి ఎగిరిపడడం ప్రారంభమైయ్యాయి. దీంతో గొడవను ఆపడం ప్రయత్నించిన ఇంకా ఎక్కువ కావడంతో కార్యక్రమాన్ని రచ్చ రచ్చ చేసేశారు. ఓ ప్రజాప్రతినిధి కోసం కార్యక్రమాన్ని ఆపడం ఎంతవరకు సమంజసమని ప్రజలు అధికారులను దుమ్మెత్తిపోస్తున్నారు.

సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శం

మేయర్ మదమంచి స్వరూప



నివాళులర్పిస్తున్న మేయర్, ఆర్పీఎస్ నాయకులు

అనంతపురం, జనవరి 3 మనం న్యూస్: భారత తొలి విప్లవోద్యమకారులు మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే మహిళలందరికీ ఆదర్శమని నగర మేయర్ మదమంచి స్వరూప పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూలు పక్కన ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్పీఎస్) వ్యవస్థాపకులు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై మహాత్మా జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల కృషి అభినందనీయమన్నారు. వివక్షను వీడనాడి భవిష్యత్ తరాలకు సమ సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఇరువురు చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి 1848 మే 12న దేశంలో బహుజనులకు మొదటి పాఠశాల ప్రారంభించారన్నారు. వసతి గృహంలో విద్యార్థినులకు నెలకొకసారి ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి అనిల్‌కు మార్‌ను నాగరాజు కోరారు. హాస్టళ్లలో తాగునీటి సమస్య వస్తే మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా నీరందించాలని విన్నవించారు. ఈ విద్యాసంవత్సరం పదవ తరగతిలో 10కి పది ఉత్తీర్ణత శాతం సాధించిన వారికి ఆర్పీఎస్ ద్వారా రూ.5వేలు చొప్పున చేయూతనిస్తామని తెలిపారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, జనవరి 3, మనం ప్రతినిధి : మన కుటుంబ సభ్యులతో పాటు ఈ ఊరు మనది.. అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలని తాడిపత్రి శాసన సభ్యులు జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 4వ వార్డులోని జేహెచ్‌ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాడిపత్రి ప్రజల సహకారం వల్లే అభివృద్ధి జరిగిందని, అభివృద్ధి సమయంలో ఇబ్బందులు తలెత్తినా ప్రజలు తమకు సహకరించారన్నారు. అందువల్లే తాడిపత్రి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. వేసవీ తరువాత ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ మంజూరు చేస్తామన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చేసేందుకు గండికోట నుంచి అధనంగా మరో పైపు లైను ఏర్పాటుకు మంజూరు అయ్యిందన్నారు. నూతనంగా మంజూరు అయిన పింఛన్ల విషయంలో కూడా వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. భర్త చనిపోయి ఆధరువు లేని వారికి ఇస్తే ఆమెపై ఆధారపడిన పిల్లలకు కొంత ఊరట ఉంటుందని, తరువాత వికలాంగులకు, వృద్ధులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక్క పట్టణంలోనే ప్రతి నెలా రూ.65లక్షల వరకు పింఛన్ మొత్తం పంపిణీ చేస్తున్నామని, ఈ మొత్తం పెరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బంది ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుదలతో సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారన్నారు. ఒకాయన 45 ఎళ్లకే పింఛన్ అంటూ సాధ్యం కాని హామిలిస్తున్నాడని ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు.రైతు, డ్వాక్రా సంఘాల రుణమాఫీని అమలు జరిగిందాన్నారు. జీవన విధానంలో ఆధునీకత వచ్చిందని అలాగే ప్రవర్థనలో కూడా మార్పు రావాల్సి ఉంటుందన్నారు. అంతకుమనుపు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారుల వాటా తదితర వాటి గురించి కమిషనర్ శివరామక్రిష్ణ వివరించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ వెంకటలక్ష్మి చేతుల మీదుగా సంక్రాంతి చంద్రన్న కానుకను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జిలాన్ బాష, కౌన్సిలర్ లక్ష్మిదేవి, గన్నెవారిపల్లి సర్పంచి చింబిలి వెంకటరమణ, సీఎస్‌డీటీ రాజశేఖర్, ఆర్ఐ మల్లేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి



3వ వార్డులో అర్హులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



అంగన్‌వాడీ కేంద్రం వద్ద మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే చాంద్‌బాష

కదిరి జనవరి 03 (మనం ప్రతినిధి) : మహిళల సంక్షేమనికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. పట్టణంలోని 3వ వార్డు, కె.కుంట్లపల్లిలో బుధవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిగా ఆయన చిరస్తాయిగా నిలిచిపోతారన్నారు. దాదాపు 16 ఏళ్ళ క్రితం ఏర్పాటైన మహీళ సంఘాలద్వారా ఎంతో మంది మహిళలు అభివృద్ధి చెందారన్నారు. గ్రామాలలోని పలు పేదల కుటుంబాలు అభివృద్ధి చెందడానికి, విద్యార్థుల చదువులకు మహిళ సంఘాల ద్వారా పొందిన ఋణాలే ఉపయోగపడ్డాయన్న విషయం అతిశేయోక్తి కాదన్నారు. కె.కుంట్లపల్లి గ్రామంలో ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీలకు సామూహిక స్త్రీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడి భవనం ఎదురుగా ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్.డి.ఓ., మునిసిపల్ కమీషనర్, తహశీల్దార్, యస్.సి. కార్పోరేషన్ డైరెక్టర్ దేవానంద్, పార్టీ నాయకులు యస్.యం.డి. ఇస్మాయిల్, ఆల్ఫా ముస్తఫా, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామూహిక సీమంతంలో ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

క్లినిక్‌ను ప్రారంభించిన పీసీసీ ఛీఫ్ రఘువీరారెడ్డి

మడకశిర, జనవరి 03, మనం ప్రతినిధి: పట్టణంలోని సాయిబాబా దేవాలయం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పార్వతి క్లినిక్‌ను ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్వతి క్లినిక్ డాక్టర్ రవిశంకర్‌చే రఘువీరారెడ్డిని బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలపై చెకప్ చేసి పలు ఆరోగ్య సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి సురంగాల నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గంగుళవాయి ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్లు నాగేంద్ర, మంజునాథ్, సీనియర్ నాయకులు ఆక్రం, నారాయణప్ప, మణూరు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి.మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోభాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూణె
3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

2) బులుసు సాంబమూర్తి
3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచివారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
1) యానాం - ఫ్రెంచ్
2) గోవా - పోర్చుగీసు
3) పులికాట్ - డచ్చి
4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి.రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచివారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడం 2) బెంగాలీ
3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
1) మైకెల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
3) దాదాబాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ - 1940
2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సే మెక్‌డోనాల్డ్
2) లాయిడ్ జార్జి
3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1; 5) 4; 6) 2; 7) 1; 8) 2; 9) 1; 10) 2; 11) 3; 12) 3; 14) 4; 15) 4; 16) 2; 17) 4; 18) 4; 19) 4; 20) 3; 21) 2; 22) 3; 23)4; 24) 1; 25) 1; 26) 2; 27) 4; 28) 3; 29) 2; 30) 2; 31) 4; 32) 3; 33) 1; 34) 1; 35) 4; 36) 3; 37) 4; 38) 2; 39) 3; 40) 1; 41) 2; 42) 4; 43) 1; 44) 4; 45) 4; 46) 2; 47) 3; 48) 4; 49) 4; 50) 2; 51) 4; 52) 4; 53) 1; 54) 2; 55) 2.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయవం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్జీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ప్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్ట్‌లు 2) అమైలోప్లాస్ట్‌లు
3) క్రొమోప్లాస్ట్‌లు 4) క్లోరోప్లాస్ట్‌లు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లొకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారాగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హప్‌మిస్టర్ 2) హేబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) ఖైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతరఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటాలమ్

31. సాంటాలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రాసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రోటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోఫోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్కోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సిక్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్తిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలెటికా
ii) ట్రిపనోమా గాంచియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ప్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-పాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.

ఆల్కలాయిడ్స్	మొక్కలు
i) ఎల్‌ఎస్‌డి	a) ఎరిత్రోక్సైలాన్
ii) కెఫిన్	b) కాఫియా అరాబికా
iii) కొకైన్	c) కెన్నాబిస్
iv) హసిస్	d) ఎర్గాట్
	e) కమెల్లియా సయనెన్సిస్

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4; 5) 1; 6) 2; 7) 4; 8) 1; 9) 1; 10) 4; 11) 3; 12) 3; 13) 4; 14) 3; 15) 4; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 1; 21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 3; 27) 3; 28) 4; 29) 3; 30) 2; 31) 3; 32) 2; 33) 4; 34) 1; 35) 1; 36) 4; 37) 1; 38) 3; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 2; 44) 2; 45) 2; 46) 4; 47) 1; 48) 2; 49) 2.

ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా పెద్దశ్రీనివాసులు



పంచాయతీ కార్యదర్శి పెద్దశ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి 3 మనం న్యూస్ : మేజర్ పంచాయతీ ఉరవకొండ పంచాయతీ కార్యదర్శిగా పెద్దశ్రీనివాసులు నియమితులయ్యారు. దీంతో ఆయన బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. మేజర్ పంచాయతీకి దాదాపు మూడేళ్ల కాలం రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా ఎంపీడీవో శివకుమార్ వ్యవహరించారు. రెగ్యులర్ కార్యదర్శి శ్రీనివాసులు రాకతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ నర్రా సుజాత, మండల అధికారులు, వార్డుమెంబర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల ఎంపీపీ సుంకు రత్నమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ తూర్పింటి శంకరప్ప, పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ సినిమా రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మహనీయుల జీవిత చరిత్రలను గ్రంథాలయాల్లో ఉంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

ఎస్కేయూ, జనవరి 3 మనంన్యూస్ : సంఘసంస్కర్తు, దేశానికి ఎనలేని సేవలందించిన మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలను కళాశాల గ్రంథాలయంలో ఉంచాలని వర్సిటీ రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని బీఈడీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌బాబు మాట్లాడుతూ.. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, ఆమె భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకుని ఉపాధ్యాయురాలిగా సమాజానికి అత్యున్నత సేవలందించి అందరి హృదయాలలో అమరజీవిగా నిలిచారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఛారిటబుల్ ట్రస్టు కమిటీ రూపొందించారని, త్వరలో ఆ ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యావశ్యకత ప్రాముఖ్యాన్ని పెంపొందించాలన్న పూలే దంపతుల ఆశయాన్ని కొనసాగించాలన్న బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం సాకే నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని, అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో విశేషంగా రాణించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత గుర్తెరిగి సమాజ సేవలో పాలు పంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఈడీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బీసీ సురేష్, ఎస్కేయూ నాయకులు నాగార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అయ్యప్ప గ్రామోత్సవం

కణేకల్లు, జనవరి 01, మనంన్యూస్ : కణేకల్లు పట్టణంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి 28వ గ్రామోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అయ్యప్ప దేవాలయం నుండి మంగళవాయిద్యాములతో ఉత్సవమూర్తి ఊరేగిస్తూ శ్రీ చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువు జలముతో స్వామి వారికి వసంతోత్సవం, గంగపూజ నిర్వహించారు. శ్రీ గణపతి పూజ, శ్రీ సుబ్రమణ్య పూజ, శ్రీ అయ్యప్ప పూజ, నవగ్రహాల పూజ, నాగులు, శివలింగములకు పాలాభిషేకం, నెయ్యాభిషేకం, తేనాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం పుష్పాభిషేకం, సహస్ర అష్టోత్తరములు, స్వామివారికి మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు దేవాలయం నుండి కణేకల్లు పట్టణ ప్రధాన వీధుల్లో శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు విక్రమసింహారెడ్డి, కర్నాటకం సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి - మా ఊరుతో ప్రజల వద్దకు పాలన



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ జయలక్ష్మీ

పామిడి, జనవరి 3 మనంన్యూస్ : తమ సమస్యలు విన్నవించడానికి కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా వారి వద్దకే వెళ్లి పరిష్కారం మార్గం చూపేలా జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం బుధవారం మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ జయలక్ష్మీ మాట్లాడుతూ.. ప్రభుత్వం మూడున్నరేళ్ల పాటు సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామన్నారు. అలాగే గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అందుకు ప్రభుత్వం రూ.15వేలు ఇస్తోందన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో రమేష్‌నాయక్, ఎంపీపీ సుమిత్రమ్మ, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి శివశంకర్, పాళ్యం నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పార్టీకలతీతంగా సంక్షేమ ఫలాలు అందజేయండి

గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి

పామిడి, జనవరి 3 మనంన్యూస్ : పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయాలని గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కత్రిమల గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం పేద ప్రజల పట్ల ప్రత్యేక దృష్టిసారించి అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేస్తామన్నారు. ప్రజలతో అనునిత్యం మమేకమై ప్రభుత్వం చేపట్టే అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన 108 ప్రజలకెంతో ఉపయోగపడు తుండటం వల్ల ఆ సర్వీసు యధావిధిగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. మంచి పనులను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ స్వీకరిస్తుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ పథకమైనా పార్టీలు కూడా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో రమేష్‌నాయక్, ఎంపీపీ సుమిత్రమ్మ, జెడ్పీటీసీ జయలక్ష్మీ, కత్రిమల సర్పంచ్ తలారి మీనా, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి శివశంకర్, పాళ్యం నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పూలే జయంతి వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

పామిడి, జనవరి 3 మనంన్యూస్ : తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని 1వ వార్డులో గల ప్రాథమిక పాఠశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి పిల్లలకు, ఉపాధ్యాయులకు పంచి పెట్టారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు బిస్కెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బెస్త నారాయణమూర్తి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి, సమాజంలో పురుషులతో సమానంగా హక్కు కల్పించాలన్న ఉద్దేశంతో మహిళలు విద్య నేర్చుకోవాలని దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యారన్నారు. ఆమె ఆశయాలను నేటి మహిళలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మోదిన్, పూల రఘు, రజాక్‌వలి, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

తమ్మేపల్లిలో దేవమ్మ జాతర

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు



కాపు రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

రాయదుర్గం, జనవరి 03, మనం న్యూస్: మండలంలోని తమ్మేపల్లి గ్రామంలో దేవమ్మ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం అమ్మవారిని ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మనాభరెడ్డి, వైస్ సర్పంచ్ చిదానంద, నారాయణ, ఆనంద్, కొండాపురం రామన్న, బేలోడు రామాంజినేయులు, బీటీపీ రాజు, వెంకటేశులు, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల హామీతో రిలే నిరాహార దీక్ష విరమణ



రిలే దీక్షను విరమింపజేస్తున్న తహసీల్దార్, ఎస్‌లు



కళ్యాణదుర్గం, జనవరి3, మనంన్యూస్: డిమాండ్ల సాధన కోసం మార్కెట్ వ్యాపారులు వారం రోజులుగా పట్టణంలో చేపడుతున్న దీక్షలను బుధవారం విరమింపజేశారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ నబీరసూల్ జోక్యం చేసుకుని వ్యాపారులతో చర్చలు నిర్వహించారు. కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. వినియోగదారుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌ను తిరిగి ప్రారంభించాలని సూచించారు. మున్సిపల్ అధికారులు సైతం చట్టాలకు లోబడే పనిచేయాల్సి ఉందన్నారు. మార్కెట్ ను ఇతరప్రాంతానికి తరలిస్తే ఆ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారస్తులకే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు వ్యాపారస్తులు అంగీకరించడంతో వారికి నిమ్మ రసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వాపారస్తులు బాలాజీ, అరుణ్, తిప్పేస్వామి, గోవిందరాజులు, మాబ్బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 6,7 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు


పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

కళ్యాణదుర్గం, జనవరి3, మనంన్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి శిక్షణ తరగతులు ఈ నెల 6,7 తేదీల్లో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో నిర్వహించనున్నట్లు సమితి తాలూకా అధ్యక్షుడు గూబనపల్లి నాగరాజు వెల్లడించారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో స్థానిక నాయకులు అంజి, శివ, తిప్పేస్వామిలతో కలసి పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చెప్పులు కుట్టేకార్మికులకు నెలకు రూ.2 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవి, గురుమూర్తి, ఓబులేశు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం, జనవరి3, మనంన్యూస్ : అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఎస్ఎఫ్ఓ చిన్నప్పయ్య సూచించారు. బుధవారం పట్టణంలోని పెట్రోల్‌బంకుల వద్ద అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణ కోసం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నఫలంగా ప్రమాదాలు సంభవిస్తే అక్కడ పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తమై వాటి నివారణ కోసం కృషి చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు వేసే సమయంలో పొగ తాగరాదని, సమీపంలో చలి మంటలు తదితర అగ్నికి సంబంధించిన కార్యకలాపాలు చేపట్టరాదని తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ రెహమాన్, సిబ్బంది విజయకృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలంటే విద్య అవసరం


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న వీసీ


పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ రాజగోపాల్


వైద్య చికిత్సలు చేస్తున్న దృశ్యం

ఎస్కేయూ, జనవరి 3 మనంన్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణించాలంటే విద్య అవసరం అని వర్సిటీ వైస్‌ఛాన్సలర్ కె.రాజగోపాల్ పేర్కొన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లో పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. మహిళలు రాణించాలంటే విద్య అవసరమని గుర్తించి విద్యావ్యాప్తికి విశేషంగా కృషి సల్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. 1850 సంవత్సరంలో సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక దురాచారాలపై పోరాటం సల్పి అణగారిన ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన పూలే దంపతుల సేవలు చిరస్మరణీయమన్నారు. మహిళలందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాల న్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ హెచ్.లజపతి రాయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌బాబు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్వీ పుల్లారెడ్డి, ప్రొఫెసర్ ఎం.డి.బావయ్య, బీసీ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు, విద్యార్థి సంఘం నాయకులు జయపాల్ యాదవ్, అక్కుల ప్ప, శివ, జయచంద్రారెడ్డి, వెంకటేష్ యాదవ్, క్రాంతికిరణ్, హేమంత్, పులిరాజు, సురేంద్ర నాయుడు, శీన తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆకుతోటపల్లిలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

మహిళల ఆరోగ్యం కుటుంబ సంక్షేమానికి పునాది

మహిళల ఆరోగ్యం కుటుంబ సంక్షేమానికి పునాది అని, మహిళలందరూ ఆరోగ్య అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వర్సిటీ వైస్‌ఛాన్సలర్ కె.రాజగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆకుతోటపల్లి పంచాయతీలో ఎస్కేయూ ఎన్ఎస్ఎస్, ఫార్మసీ విద్యార్థులు 'కుటుంబ సంక్షేమం - ఆరోగ్యం' అనే అంశంపై ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామస్తుల రక్త నిర్ధారణ పరీక్షలు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్సిటీ వైస్‌ఛాన్సలర్ కె.రాజగోపాల్ మాట్లాడుతూ.. జన్మభూమి కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పంలో భాగంగా ఎస్కేయూ విద్యార్థులను భాగస్వామ్యం చేసి జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. ఫార్మసీ విద్యార్థులు రక్తనిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆ సమాచారాన్ని ఆరోగ్య కేంద్రంలో నిక్షిప్తం చేస్తారని వర్సిటీ రెక్టార్ ఆచార్య హెచ్.లజపతిరాయ్ అన్నారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎం.బాబు, డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ ఈ సందర్భంగా వైద్య సేవలందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.సుధాకర్‌బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య కృష్ణకుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రఘు, ప్రోగ్రాం ఆఫీసర్ వరలక్ష్మీ, సర్పంచ్ మేకల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఉన్నం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి


జన్మభూమిలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీరామలక్ష్మిగోవిందప్ప

కళ్యాణదుర్గం, జనవరి 03,మనంన్యూస్ : ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయచౌదరి అన్నారు. బుధవారం పట్టణంలోని 7, 8వ వార్డుల్లో జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీరామ లక్ష్మి గోవిందప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ వెంకటేశులు, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అర్హత ఉన్న పేదలకు రూ.1000, రేషన్‌కార్డు, తద్వారా కుటుంబంలో ఒక్కో వ్యక్తికి 5 కిలోల మేర బియ్యం పంపిణీ, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగత మరుగుదొడ్లు, నిరాశ్రయులకు ఇంటి పట్టాలు, పక్కా గృహాలు, ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు అందించామన్నారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతినెలా ఈ పథకాల అమలుపై పర్యవేక్షణ చేపడుతూ ప్రజలకు బాసటగా నిలుస్తున్నామన్నారు. సంక్షేమం- సంతృప్తిలో భాగంగా ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. పలు కారణాల వల్ల అర్హత ఉన్న నిరుపేదలకు పథకాలు అందలేక పోతే వారిని గుర్తించి వెంటనే లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. పథకాల మంజూరు కోసం ఎవరి సిఫార్సులు అవసరం లేదన్నారు. అర్హత ఉంటే ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకుంటే వారి అర్హతను గుర్తించి పథకాలు తక్షణం మంజూరు చేస్తామన్నారు. ఇదివరకు ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ వైపీ రమేష్, కో ఆప్షన్ సభ్యులు మురళి, కౌన్సిలర్లు కొల్లాపురప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూపసముద్రంలో ఐదో విడత జన్మభూమి - మా ఊరు

గుమ్మగట్ట, జనవరి 03, మనంన్యూస్ :మండలంలోని భూపసముద్రం గ్రామంలో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ వినోదమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తహశీల్దార్ అఫ్జల్‌ఖాన్ హాజరైయ్యారు. ప్రభుత్వం చేపట్టిన 8 కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను ఎంపీపీ పూజారి పాలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు ఆటపాటలు అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని ఎంపీపీ పాలయ్య దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎంపీపీ స్పందిస్తూ.. హైస్కూల్ మంజూరైందని స్థలం లేక ఇబ్బందిగా ఉండడం వల్ల నిర్మించలేదని, మండల తహశీల్దార్ స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సంబంధించి 35, పెన్షన్ 05, తదితర అంశాలపై 08, మొత్త 48 అర్జీలు అందినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ గిరిమల్లప్ప, ఏపీఓ వెంకటేశ్ నాయక్, ఫిష్ డిపార్టుమెంట్ నాగరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కంట్రీబ్యూటర్ పింఛన్ రద్దు చేయాలి

జన్మభూమి మా ఊరు ప్రోగ్రాంలో

ఉపాధ్యాయుల వినతి

ఓబుళదేవరచెరువు జనవరి 03 (మనం న్యూస్) : ఓ.డి.చెరువు మండల పరిధిలోని మిట్టపల్లి, ఇనగలూరు పంచాయితీలలో ఐదవ విడత జన్మభూమి మా ఊరు ప్రోగ్రాం కార్యక్రమంలో కంట్రీబూషన్ ఫించన్ రద్దుచేసి పాత ఫించన్ విదానాని అమలు చేయాలంటు జన్మభూమి మా ఊరు కార్యక్రమములో బుధవారం ఉపాధ్యాయులు పైపేటి మోహన్‌రెడ్డి, షబ్బీర్, అహమ్మద్ పలువురు ఉపాధ్యాయబృందం తహశీల్దార్, జడ్.పి.టి.సి.లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఒకటి సెప్టెంబర్ 2004 నుంచి నేటి వరకు సుమారుగా ఒక లక్ష ఎనభైనాలుగు వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు నియమింపబడి ఉన్నారు. వీరందరికి కంట్రీబ్యూటర్ ఫించను విధానం సి.పి.యస్. అమలు చేయబడుతుంది. ఈ విదానం వల్ల ఉద్యోగులకు పదవీవిరమణ అనంతరం ఎటువంటి ఆర్థిక భద్రత ఉండుటలేదు. గడిచిన పదమూడు సంవత్సరముల కాలంలో ఈ సీపీయస్ విదానం క్రింద సుమారు 280 మంది సీపీయస్ ఉద్యోగులు మరణిస్తే వారిపై ఆదారపడ్డ కుటుంబ సభ్యులకు ఆశించిన ఆర్థిక ప్రయోజనాలు అందలేదు. ఫలితంగా ఆయా కుటుంబాలు నిరాస్థిరులై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మన రాష్ట్రంలో లక్షలాధి కుటుంబాలను ప్రత్యక్షంగా పరోక్షంగా చెడుగా ప్రభావితం చేస్తున్న ఈ సీపీయస్ విదానాన్ని రద్దు చేసి పాత ఫించన్ విదానాని అమలు పరచాలని ఈ జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షబ్బీర్ అహమ్మద్, సురేష్, పైపేటి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో

పేదరిక నిర్మూలన

ఓబుళదేవరచెరువు జనవరి 03 (మనం న్యూస్): ఓ.డి.చెరువు మండలంలోని మిట్టపల్లి, ఇనగలూరు గ్రామ పంచాయితీలలో బుధవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జడ్.పి.టి.సి. పిట్టా ఓబుళరెడ్డి, ఎం.పి.పి. ఇస్మాయిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన సాధ్యమని వారు పేర్కొన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జట్‌లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధితో పాటు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. పేదలకు వివాహ సమయంలో రూ. 30,000/-లు అందిస్తున్నారన్నారు. పార్టీలకు అతీథంగా పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేయాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిసలు పనిచేస్తున్నారన్నారు. అలాగే పుట్టపర్తి ఎమ్మెల్యే ప్రభుత్వం చీప్‌వీప్ పల్లెరఘునాథరెడ్డిగారు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిసలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, తహశీల్దార్ ఎల్.రెడ్డి, ఎం.పి.డి.ఓ. నాగరాజు, ఎ.పి.యం. మంజుల, ఎం.పి.టి.సి. ఉషారాణి, కోఆప్షన్ మెంబర్ నిజాంవలి, అన్నిశాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, తేదేపా నాయకులు పాల్గొన్నారు.

36వ రాష్ట్ర మహాసభల

కరపత్రాలు విడుదల

కదిరి జనవరి 03 (మనం ప్రతినిధి): అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 36వ రాష్ట్ర మహసభల కరపత్రాలను పట్టణంలోని వాల్మీకి పాఠశాల కరస్పాండెంట్ పవన్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం విడుదల చేసారు. ఎబివిపి స్టేట్ వర్కింగ్ మెంబర్ రాజ మహేంద్రవరంలో ఈ నెల 26వ తేది నుండి మూడు రోజుల పాటు మహాసభలు జరుగనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న దాడులు, రాష్ట్ర స్థితి విద్యారంగ స్థితి తదితర అంశాలపై విస్తృత స్థాయి చర్చ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్, జి.మహేష్, ఎస్.ఎస్.ఓ. నగర కార్యదర్శి నరేష్, కార్యకర్తలు చిన్ను, నవీన్ రెడ్డి, శ్యామ్, మల్లి, శ్రీను చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా



చెన్నేకొత్తపల్లి, జనవరి 3 మనం న్యూస్: ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీల్లో బాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే మూడు విడుతలుగా రైతుల బ్యాంకుల్లో వున్న అప్పులకోసం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులను చేసిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి కుటుంబాభివృద్ధ సామాజిక అభివృద్దికి ప్రభుత్వం బాటపడుతుందని ఆయన అన్నారు. బుధవారం ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి పట్టణం వద్దగల మాల్యవంతం గ్రామంలో 5వ విడుత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర చలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వివిదసంక్షేమ పథకాలైన ఎన్టీఆర్ గృహాలు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ చంద్రన్న పసుపు కుంకుమ పథకం, కార్మికులకు చంద్రన్న బీమా, రైతులకు రుణమాఫీ, రైతు పథకం ద్వారా సబ్సిడి రూపంలో రైతులకు ట్రాక్టర్లను ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలను, ఉపాది హామీ నిధులద్వారా చెక్‌డ్యాములు, కల్వర్టులు ఫారంపాండ్లు, నీరు చెట్టు కార్యక్రమం ద్వారా రైతులకు పొలాలు, కాలువల మరమ్మత్తులు, చెట్లున ఆటుడం ఎన్టీర్ ఆరోగ్యశ్రీ, పింఛన్లు, తదతర సంక్షేమ పథకాలను అందిస్తున్నాదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రతి రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే ధేయమన్నారు. రాష్ట్రం విడిపోయి లోబడ్జెట్‌లో వున్నప్పటికి హామీలను నెరవేస్తున్నదన్నారు. డ్వాక్రా మహిళలను చైతన్యం చేయడానికి నెలకు రూ.10వేలు ఆర్థిక వనరులు సమకూర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. సాధికార మిత్రుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి అటువంటి వారికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్దితో రాష్ట్రాబివృద్ధి, గ్రామాల అభివృద్దితోపాటు సిసిరోడ్లు, ప్రభుత్వ కార్యాలయ బశనాలు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, సముధాయ భవనాలను ఆయా గ్రామాల్లో ప్రభుత్వం నిధులతో భవనాలు నిర్వహిస్తున్నామన్నరు. అలాగే రైతుల శ్రేయస్సుకోసం ఉచిత విద్యుత్ సరఫరాను అందిస్తున్నదన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడమే ధేయంగా డ్వాక్రా సంఘాల మహిళలు తమ పనితీరును మెరుగు పరుచాలన్నారు. ప్రభుత్వం ద్వారా గత మూడున్నర సంవత్సరంలో ఎవరెవరికి అందాయి. ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరిచేరని వారు ఎంతమంది వున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలు ఏమిటి అన్న విషయాలు తెలుసుకొని ముఖ్యమంత్రి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వరదాపుంర సూరి మాట్లాడుతూ నియోజకర్గ ప్రజల అభివృద్ధికోసం రాష్ట్రట మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రత్యేక నిధులద్వారా నియోజకవర్గంలో సిసి రోడ్లను, అంగన్‌వాడీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతోపాటు ప్రజాప్రతినిదులు, నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, బుజ్జితో పాటు స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు, ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవాస్ఫూర్తితో నిరుపేదలకు సహాయం

సామిక్‌చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్

రామమోహన్ రెడ్డి

తనకల్లు జనవరి 3 (మనంన్యూస్) : మండల పరిదిలోని నల్లగుట్లపల్లికి చెందిన చాను అను వ్యక్తి 9 నెలలుగా ఆనారోగ్యంతో భాధ పడుతుండగా,ఇదే నల్లగుట్లపల్లికి చెందిన బంగారు లక్ష్మిదేవి రెండు సంవత్సరాలుగా పాశ్చవాతంతో మంచము మీదనే ఉన్న ఆమెకు,ఇరు కుటుంబాలు పోషణతో ఇబ్బందిగా ఉండడంవల్ల స్థానిక నాయకులు సామిక్‌చార్టబుల్ ట్రస్టు దృష్టికి తీసుకురావడంతో బుధవారం సామిక్‌చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్ రామమోహన్‌రెడ్డి ఒకొక్క కుంటుంబానికి 10 వేల రూపాయలు సామిక్‌చార్టబుల్ ట్రస్టు ద్వార అందచేశారు. బిళ్ళురిరామమోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న సామిక్‌చార్టబుల్ ట్రస్టు సేవకార్యక్రమం దిగ్విజయంగా కొనసాగాలని,అతను చేస్తున్న సామిక్‌చార్టబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు మరింత సేవలు చేయాలని స్థానిక ప్రజలు కోరారు.అనంతరం సామిక్‌చార్టబుల్ ట్రస్టు మేనేజింగ్ డెరైక్టర్ రామమోహన్‌రెడ్డి మాట్లాడుతు మేము స్థాపించిన సామిక్‌చార్టబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు మా వంతు సేవ చేయాలని దృడ సంకల్పంతో ఈ సామిక్‌చార్టబుల్ ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పేద ప్రజలకు మాత్రమే కాకుండా ,వ ధ్ధులకు,వికాలంగులకు, నిరుపేదలకు,వితంతువులకు ఏవిధమైన సహాయ సహాకారాలు అందించడంలో మా సామిక్‌చార్టబుల్ ట్రస్టు ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామిక్‌చార్టబుల్ ట్రస్టు సభ్యులు నర్శిరెడ్డి, జనార్దనరెడ్డి, గోపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, చందురెడ్డి,శ్రీనివాసులు,తదితరులు పాల్గోన్నారు.

జన్మభూమిలో సమస్యల వెల్లువ



హౌసింగ్ ఎ.ఈ.ని నిలదీస్తున్న గౌసియ

గాండ్లపెంట, జనవరి 03 (మనం న్యూస్): గాండ్లపెంట మండలం, వేపరాళ్ళ పంచాయితీలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం సర్పంచ్ సరస్వతమ్మ, తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. పలువురు వృద్దులు మా వయస్సును నిర్ధారించి మాకు ఫించన్లు ఇవ్వవలసిందిగా వేడుకున్నారు. అయ్యా తహశీల్దారుగారు మూడు జన్మభూముల నుండి మాకు ఫించను ఇస్తామని ఆశపెట్టి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దయచేసి మమ్మల్ని ఆదుకోండి అని వేడుకున్నారు. దీనికి స్పందించిన తహశీల్దారు వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఈ. షామీర్‌బాషని పలువురు గ్రామస్తులు నిలదీసారు. ప్రజా సాధికార సర్వేలో మాకుటుంబాలను గృహనిర్మాణాలకు అర్హులమని నిర్ధారించారు. అయితే ఇంత వరకు ఎటువంటి గృహాలను మాకు మంజూరు చేయలేదు. దీనికి సంబంధించి ఇదివరకే మండల కేంద్రంలో దర్నాకూడా చేసాము. అదిగోఇదిగో అంటూ మమ్మల్ని తీవ్రంగా ఇబ్బందిపేడుతున్నారని. జన్మభూమిని కార్యక్రమాన్ని కొద్దిసేపు అడ్డుకున్నారు. తహశీల్దారు ఇచ్చిన వివరణతో సమస్య సద్దుమనిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ రవూఫ్, ఎం.పి.టి.సి. శ్వేత, పశువైద్యఅధికారి ప్రవీన్, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అయ్యా! నీటి సమస్య

పరిష్కరించండి

గాండ్లపెంట జనవరి 03 (మనం న్యూస్): బుధవారం మండల అభివృద్ధి అధికారి శ్రీరాములు అధ్యక్షతన తుమ్మలబైలు పంచాయితీలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దతాండా వాసులు అయ్యా! మాకు త్రాగునీరు అందించాలని అదేవిధంగా పంచాయితీలోని కొత్తచెరువుకు మరమత్తులు నిర్వహించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓ.డి. చెరువు మండల పరిధిలో

నేడు 'జన్మభూమి – మా ఊరు'

ఓబుళదేవరచెరువు జనవరి 03 (మనం న్యూస్): ఓ.డి.చెరువు మండల పరిధిలోని డబురువారిపల్లి, మామిళ్ళకుంట్లపల్లి పంచాయితీలలో గురువారం ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఉన్నది. గ్రామాలలో నెలకొన్న ఎలాంటి సమస్యలనైన అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దారు ఎల్.రెడ్డి, ఎం.పి.డి.ఓ. నాగరాజు పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

జన్మభూమిలో వెల్లువెత్తిన వినతులు

తనకల్లు జనవరి 03 (మనం న్యూస్) : మండలం పరిధిలోని టి.సదుం, బాలసముద్రం గ్రామాలలో బుధవారం నిర్వహించిన 5వ విడత జన్మ భూమి - మాఊరు కార్యక్రమము రెండు టీములుగా నిర్వహించారు టి.సదుం ఎంపిడిఓ రమేషబాబు అధ్యక్షతన, బాలసముద్రంలో స్పెషల్ ఆఫీసర్ కొండలరావు, తహశీల్దార్ లక్ష్మీనాయక్‌ల అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. సదుం గ్రామంలో ముస్లీం సోదరులు మసీదుకు ప్రహరి గోడ త్వరగా నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు. గత 6 నెలల క్రితం పంచాయితీ బోరులో నీలు రాకుండా వుంటే మసీదు బోరు ద్వారా నీరు అందించండి, మసీదుకు డబ్బులు ఇస్తామని ఇంతవరకు డబ్బులు అందలేదని అవేదన వ్యక్తం చేశారు. బాలసముద్రంలో కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని అధికారులతో వాధనకుదిగారు. అనంతరం తహశీల్దార్ లక్ష్మీనాయక్ విద్యార్థులకు వెలుగు ద్వారా మంజూరైన ఉపకా రవేతనములు తల్లిదండ్రులకు అందించారు. సదుంలో ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో సాముహిక శ్రీమంతాలు నిర్వహించారు ఇందులో బాగంగా టీచ ర్ మురళీధర్ మానవతాదృపదంతో 5 మంది గర్భవతులకు చీరలు పంపిణి చేశారు. అధికారులు, రేషన్‌కార్డులు పంపిణిచేశారు. పింఛన్లు జాబితాను చదివి వినిపించారు. ఈకార్యక్రమానికి సర్పంచులు చిలకల హమీద, పూల నిర్మల, హౌసింగ్ ఎఈ శేఖర్, ఎపిఎం. సూర్యనారాయణ, ఐసిడిఎస్. సూపర్‌వైజర్లు శాంతమ్మ, రఫీమున్నీషా, అంగన్‌వాడి కార్య కర్తలు, వైద్యసిబ్బంది, తదితర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణులకు చీరల పంపిణీ

చెన్నేకొత్తపల్లి, జనవరి 3 మనం న్యూస్: మండలంలోనిప్యాదింటి గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంగాభవాని ఆధ్వర్యంలో ఆశాఖకున ంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ప్రజలను ఎంతో ఆకర్షించింది. వీటిని పరిశీలించడానికి మండల ప్రత్యేకాధికారి సతీష్, ఎంపిడిఓ రామాంజినేయులు, ఎంపిపి అంకి అమరేంద్ర, కన్వీనర్‌రామకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, పరిశీలించారు. అనంతరం ప్యాదింటి పంచాయతీ పరిధిలోని 8 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి విజయ్ గర్భిణీ స్త్రీలకు చీరలను ఉచితంగా అందించారు. అనంతరం ఆయన్ను అంగన్‌వాడీ సిబ్బంది సన్మానించారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

గోరంట్ల, జనవరి 3 మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణకోసం దశాబ్దాలుగా పోరాటంలో బాగంగా మందకృష్ణ మాదిగ తలపెట్టిన నిరాహారదీక్షకు తెలంగాణ ప్రభుత్వం నిరాఖరించడమేకాకుండా నిర్బంధంలో వుంచడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా భావిస్తూ నిర్వహిస్తున్నామని అందులో బాగంగా పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో బైటాయించి నిరసన తెలిపారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎంఆర్‌పిఎస్ నాయకులపట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని వీరి వైఖరి బ్రిటీష్ ప్రభుత్వాన్ని గుర్తు చేస్తున్నదన్నారు. అనంతరం కార్యాలయ అధికారి జనార్దన్‌రెడ్డికి వినతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు గోరంట్ల నారాయణ, సైకిల్ నరసింహులు, రామచంద్ర, వెంకటరాముడు, గంగ ప్రస్వామి, నరసింహులు, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఏటీఎం భవన నిర్మాణానికి భూమిపూజ

గోరంట్ల, జనవరి 3 మనం న్యూస్: పట్టణంలోని సహకార సంఘం కార్యాలయ పరిదిలో గల ఎడిసిసి బ్యాంకు వద్ద ఎటిఎం ఏర్పాటు చేయడంకోసం భవన నిర్మాణానికి సహకారసంఘం జిల్లా చైర్మన్ శివశంకర్‌రెడ్డి భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకులతో మాదిరిగా సహకార సంఘం పరిదిలోని రైతులకు ఎలాంటి శరతులు లేకుండా రూ.1.25లక్షల రుణాలు నేరుగా అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.12కోట్లు రుణాలు ఇచ్చామని, రూ.3కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. ఆస్తులు సంపాదించామని, మంచి సేవలు అందిస్తున్నామనే ఆత్మసంతృప్తి కలుగుతున్నదన్నారు. అయితే అనంతపురంలో చిన్న సంఘటన జరుగడంతో గత 9 నెలలుగా అభివృద్దిలో వెనుకబడుతున్నామని, అయితే సహకార సంఘాలు ఎంతో అభివృద్ది చెందుతున్నాయన్నారు.

పింఛన్ల పంపిణీపై అధికారుల తనిఖీ

గోరంట్ల, జనవరి 3 మనం న్యూస్:
ప్రభుత్వం ద్వారా ప్రతినెల నిర్వహి స్తున్న నెలవారీ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బాగంగా బుధవారం గోరంట్ల, బూదిలి, మందలపల్లి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పంపిణీ కార్యక్రమాన్ని అనంతపురం డిఆర్‌డిఎ అకౌంట్ ఆఫీసర్ రాధాకృష్ణమూర్తి, పర్యవేక్షకులు నజీర్‌లు తనిఖీ చేశారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేస్తున్న కందికుంట యశోదమ్మ



పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బి.సి. ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంపావని గోవిందు

కదిరి, జనవరి 03 (మనం ప్రతినిధి): దేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కదిరి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోదమ్మ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల ఆవరణంలో కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ తరుపున విద్యార్థులకు ఉచితంగా పుస్తకలు పంపిణీ చేసారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని విద్యార్థులకు ఆమె పిలుపునిచ్చారు.

బ.సి. ఉద్యోగ సంక్షేమ సంఘం అంపావతిని గోవిందు ఆధ్వర్యంలో...

పట్టణంలోని యస్.సి. బాలికల వసతి గృహంలో బి.సి. ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అంపావతి గోవిందు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు చదువుకోవడం పట్ల వివక్ష ఉన్న ఆనాటి పరిస్థితులలో సావిత్రిబాయి పూలే స్వంతంగా బాలికలకు వసతి గృహంలో చదువునేర్పించి మహిళల తలరాతను మార్చడానికి ఎంతో కృషిచేసారన్నారు.

బి.సి. సంక్షేమ సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్:

పట్టణంలోని బి.సి. బాలికల వసతి గృహంలో సంపంగి గోవర్ధన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. వితంతువులను చీకటి గదిలో వేసి బందించే ఆచారలతో సహా పలు మహిళలకు వ్యతిరేకంగా ఉన్న ఆచారాలన్నింటిని ఎదుర్కొన్న మహిళగా ప్రజలందరి గుండెల్లో ఆమె చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కీర్తించారు.

కొనసాగుతున్న 'జన్మభూమి - మా ఊరు'



పింఛను కోసం ఎదురుచూస్తున్న మహిళలు

నల్లమాడ జనవరి 03 (మనం న్యూస్) : మండల పరిధిలోని వేళ్ళమద్ది, వంకరకుంట గ్రామాలలో బుధవారం రెండవ రోజు ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఎం.పి.డి.ఓ. రాబర్ట్ విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు అమీర్‌బాషా, ఈ.ఓ.ఆర్.డి. సాంబయ్య, ఎ.పి.ఓ. రఘునాథరెడ్డి, ఎ.ఓ. రాజారెడ్డి పశువైద్యఅధికారి రవినాయక్, పలుశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామి ఫించన్, రేషన్, ఎన్.టి.ఆర్. ఇండ్లు, ఋణమాఫి తదితర సమస్యలు ఏమైన ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలు ఫించను, రేషన్‌కార్డులు, ఋణమాఫి, పంటనష్ట పరిహారం కొందరికి మంజూరు కాలేదంటు ఆయా శాఖ అధికారులకు జన్మభూమిలో వినతి పత్రం అందజేసారు. స్పందించిన అధికారులు ఈ సమస్యలు దృష్టిలో పెట్టుకొని పై అధికారులకు తెలియజేసి సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడ్తామని హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కారం కాలేదంటు వివిధ గ్రామాలనుంచి వచ్చిన లబ్దిదారులు అధికారులపై ధ్వజం ఎత్తారు. సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ నాయకులకే అందజేస్తున్నారే తప్ప అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందడంలేదని పలువురు అధికారులపై తిరగబడ్డారు. స్పందించిన అధికారులు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్., వి.ఆర్.ఓ.లు, పంచాయితీ కార్యదర్శులు, ఎం.పి.టీ.సి. సభ్యులు, పలుశాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తెప్పోత్సవంను విజయవంతం చేయండి

చీఫ్ విప్ పల్లె

పుట్టపర్తి, జనవరి 3 మనం న్యూస్:
అనంతపురం జిల్లాలో అతిపెద్దదైన బుక్కపట్నం చెరువు హంద్రినీవా సుజల స్రవంతి ద్వారాత్వరలో నిండబోతోందని ఈ చెరువులో ఈ నెల 11న ముఖ్యమంత్రిచే తెప్పోత్సవంకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చీఫ్‌విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి కోరారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో బాగంగా బుధవారం పుట్టపర్తినగర పంచాయతీ పరిదిలోని 3వ వార్డులో కౌన్సిలర్ సుభాషిని అద్యక్షతన గ్రామసభ జరగగా ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్‌పల్లె పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గత ఏడాది జన్మభూమి కార్యక్రమంలో బాగంగా బుక్కపట్నంలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుక్కపట్నం చె రువుకునీరు ఇస్తాని వాగ్దానం చేసి ఆ హామీని నెరవేర్చి తిరిగి మనముందుకు వస్తున్నాడని, కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు కృష్ణాజలాలు అందించిన అపర భగీరథుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఈ ప్రాంత ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ నెల 7వ తేదీలోపు చెరువునిండి 11న చెరువులో తెప్పోత్సవం కార్యక్రమం జరుగునన్న ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజలు అధికంగా హాజరు కావాలని కోరారు. బుక్కపట్నం చె రువుకునీరు చేరడం వల్ల బుక్కపట్నం, కొత్తచెరువు,పుట్టపర్తి మండలాల్లోని చాలా గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగాయని, బోర్లద్వారా సమృద్దిగా లభిస్తున్న నీటిలో రైతులు పంటలుసాగుచేసుకోవడం ఆనందంగా వుందన్నారు. 67 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్దిని తాను మూడున్నర వత్సరాలలో చేశానని, నియోజకవర్గ అభివృద్దికి మూడేళ్లలో రూ.2300 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బెస్తచలపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, కమీషనర్ విజయభాస్కర్‌రెడ్డి, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజినేయులతోపాటు దేశం నాయకులు బివి ప్రసాద్, కొండ సాని సురేష్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీరారెడ్డి ప్రజలకు మేలుచేకూరడం నీకు ఇష్టం లేదా..?

- అభివృద్ధి నిరోధకుడా ..?
  లేక ప్రజల శ్రేయస్సుకోరే వారా..?
- పార్టీ ఉనికి కోసం ప్రజలను
  రెచ్చగొట్టడం సరికాదు
- రఘువీరాపై ఎమ్మెల్యే ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ ఉన్నం

కళ్యాణదుర్గం, జనవరి 3, మనంన్యూస్ : రఘువీరా ప్రజలకు మేలుచేకూరడం నీకు ఇష్టం లేదా అని ఎంఎల్ఏ ఉన్నం హనుమంతరాయచౌదరి సూటిగా ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం పట్టణంలోని గుండ్లప్పదొడ్డి కాలనీలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మిగోవిందప్ప, జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ చైర్మన్ వైపీరమేష్, శ్రీనివాస్‌రెడ్డి,మురళితదితరులతో కలిసి విలేకురులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా జరుగుతుండటం మీకు తెలీదా అని నిలదీశారు. పార్టీ గెలుపుకోసం ప్రజలను రెచ్చగొట్టే తత్వం సరికాదని హితబోధ చేశారు. కాంగ్రెస్‌పాలనతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోయాయని ధ్వజమెత్తారు. ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ బిల్లులు కాజేయడంతో నేడు అర్హత గల నిరుపేదలకు సైతం ఇళ్ళు మంజూరు కాని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. మీ పాలనలో జరిగిన అవినీతి అక్రమాల పుట్టను వెలికితీస్తే కనీసం నీవు గ్రామాల్లో కూడా తిరగలేవ ని హెచ్చరించారు. ఇంతకూ నీవు అభివృద్ధి నిరోధకుడా లేక ప్రజాశ్రేయస్సుకోరేవాడవా అని నిలదీశారు. బయోమెట్రిక్ పద్ధతి ద్వారా అర్హతగల ప్రతి పేదోడికి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. 2010 నుండి 2013 వరకు అర్హత గల రైతులకు ఇన్‌పుట్‌సబ్సీడీ అందక లబోదిబో మన్న సందర్భాలు గుర్తులేదా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డులు, పింఛన్లు, దీపం పథకం, తదితర వాటిలో దోచుకుని ప్రజలను మోసం చేసిన ఘనత మీదే అన్నారు. మీలో నిజాయితీ ఉంటే ప్రజలకు అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేయాలి తప్పా ప్రబుత్వం దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. పథకాలు అందని వారి జాబితాను జన్మభూమి దృష్టికి తీసుకొస్తే అర్హత ఉంటే వెంటనే మంజూరు చేస్తామని సూచించారు. ఇప్పటికైనా నిందారోపణలు, తప్పుడు రాజకీయాలు చేయడం మాని ప్రజా శ్రేయస్సును కోరాలని సూచించారు.

ప్రశాంతంగా రెండవ రోజు జన్మభూమి కార్యక్రమం

మండల పరిధిలోని బొమ్మగానిపల్లి, కన్నేపల్లి గ్రామాలలో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రెండు పంచాయితీలలో నియోజకవర్గ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, కళ్యాణదుర్గం ఆర్డీఓ రామక్రిష్ణారెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం ఎన్నో ప్రజా ప్రయోజనాలను చేస్తోందని వాటిని చూసి ఓర్వలేక కొందరు లేని పోని సమస్యలను సృష్టిస్తున్నారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, ఎన్టీఆర్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఇన్‌పుట్ సబ్సిడీ రైతు రుణమాఫీ, 7 గంటల ఉచిత విద్యుత్, చంద్రన్న కానుకలు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇంకా రానున్న రోజులలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరిన్ని పథకాలను ప్రవేశపెడుతున్నారని ప్రజలకు తెలియజేశారు. అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్‌కార్డులు అందజేస్తామని అలాగే నిరుద్యోగ భృతి యిస్తామని సభ ముఖంగా తెలియజే శారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశేషు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీపీ మంజుళ, సర్పంచు లు భాగ్యమ్మ తిమ్మప్ప చౌదరి, మాజీ కన్వీనర్ రాయల మంజునాథ్ చౌదరి, మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, చిత్తప్ప, ఈశ్వరరెడ్డి, రాజన్న, అన్ని శాఖల కు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రభుత్వ చీఫ్ విప్ పయ్యావుల కేశవ్



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 3 మనం న్యూస్ : వజ్రకరూరు మండలంలోని చాబాల గ్రామంలో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించడమే లక్ష్యమన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రూ.15 కోట్లతో రోడ్డు మంజూరు చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఇంకా మంజూరు చేయకుంటే వెంటనే చేస్తామన్నారు. అలాగే స్వచ్ఛభారత్ ద్వారా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. తాగునీటి సమస్య రాకుండా సమ్మర్ స్టోరేజ్‌లు పూర్తిస్థాయిలో నింపామన్నారు. అర్హులెవరైనా ఉంటే పింఛన్లు, ఇళ్లు, రేషన్‌కార్డులకు అర్జీలు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశులు, చల్లా బ్రదర్స్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ తూర్పింటి శంకరప్ప, మైనార్టీ నాయకులు వలి, దస్తగిరి, తెలుగు యువత నాయకులు ప్యాపిలి నాగేంద్ర, సర్పంచ్ ఎర్రిస్వామి, ఎంపీటీసీలు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, డీఆర్‌డీఏ - వెలుగు సిబ్బంది, మండల డెవలప్‌మెంట్ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

మడకశిరలో పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా

కలెక్టర్ వీరపాండయ్యన్

మడకశిర, జనవరి 03, మనంప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మడకశిర పుర ప్రజలకు తెలియజేశారు. బుధవారం మడకశిర పట్టణం లోని 3,8వ వార్డులో ఛైర్మన్ శరణ్య సుబ్బరాయుడు, కమీషనర్ సంఘం శ్రీనివాసులు ఆధ్వర్యంలో తలపెట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే ఈరన్నలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని, అదే విధంగా ప్రజలకు పథకాలు అందుతాయా లేదా..? ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికే జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా మడకశిర తాలుకాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, జిల్లాకు పరిశ్రమలు వస్తే వాటిని ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత మడకశిరకు ఇస్తామన్నారు. మడకశిర పట్టణంలో త్రాగునీటిలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉండడంతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదన పంపాలని సూచించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద 2116 ఇల్లు మంజూరు అయ్యాయని, వాటికి స్థలం కేటాయింపుకు గ్రీన్ సిగ్నిల్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెస్ట్ మేనేజ్‌మెంట్ పథకానికి మడకశిర నగరపంచాయితీ ఎంపిక అయిందని త్వరలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు స్థలాన్ని ఏర్పాటు చేసి, డంపింగ్ యార్డు ఏర్పాటు ఖర్చుపై ప్రతిపాదన పంపాలని కమీషనర్‌కు ఆదేశించారు. ఏదీఏమైన ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంపై అధికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకటేశులు, ఎంపీపీ బొజ్జప్ప, వైస్ ఛైర్మన్ పూలతోట పరమేష్, పట్టణ కౌన్సిలర్లు మనోహర్, నాగిరెడ్డి, శిల్ప రమేష్, నాగరాజు, గంగమ్మ గోవిందప్ప, గోపాల్, రాజు, ఈశ్వరప్ప, రమణ, ఆరోగ్య సిబ్బంది, సీడీపీఓ ఇందిరాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, నగర పంచాయితీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

